కరీంనగర్ వార్త
కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల
బుధవారం 25, అక్టోబర్ 2023 16 పేజీలు



# ఘనంగా దసరా సంబరాలు





**సిరిసిల్ల టౌన్,ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలో ఘనంగా దసరా సంబరాలు నిర్వహించారు. రెండు రోజులు సోమ, మంగళవారలు దసరా సంబరాలు ప్రజలందరు జరుపుకున్నారు. అలయలలో వాహనాలకు ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. సాయంత్రం అలయలలో ప్రత్యేక దర్శనాలు జరుపుకొని దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మంగళవారం సాయంత్రం రావాణ దహానాన్ని రాంలీల మైదనంలో హిందు ఉత్సవ సమితి అధ్వర్యంలో ఏర్పాటు చేసి దహానం కార్యాక్రమం నిర్వహించారు. రాముడి వేషదరణలో మాజి మున్సిపల్ చైర్‌పర్సన్ అడెపు రవీందర్, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, పత్తిపాక సురేష్, తదితరులు పాల్గొన్నారు.



2 లో..

## ధరణితో రైతులకు
# తప్పని తిప్పలు

**ప్రభాతవార్త, ఇల్లందకుంట:** ముఖ్యమంత్రి కేసిఆర్ తన చేతుల మీదుగా తెలంగాణ రాష్ట్రంలోని వ్యవసాయ, వ్యవసాయేతర ఆస్తుల రిజిస్ట్రేషన్‌ల కొరకు ధరణి అనే పోర్టల్‌ను మేడ్చల్ జిల్లా మూడుచింతలపల్లి తహసీల్ధార్ కార్యాలయంలో అక్టోబర్ 29, 2020 నాడు ప్రారంభించిన విషయం తెలిసిందే. భూమి రిజిస్ట్రేషన్‌లు, ఆస్తుల బదిలీలకు జవాబుదారీతనంతో పాటు సురక్షితంగా ప్రజలకు ఇబ్బందులు లేని విధంగా సేవలను అందించడం కోసం ప్రారంభించబడిన ఈ ధరణీ పోర్టల్ వినియోగంలో ఇప్పడు గందరగోళం ఏర్పడింది.

ధరణి స్లాట్ క్యాన్సలేషన్ అమౌంట్ తిరిగి రావట కేసిఆర్ సారు?

తిరిగి రావని చెప్తున్న తహసిల్దార్‌లు, ధరణి జిల్లా అధికారులు

తహసీల్ధార్ లాగిన్‌లోకి వెల్లకు ముందు ధరణి ఆపరేటర్‌లు ఎందుకు తనిఖీలు చేయట్లేదు?

తహసీల్ధార్ లాగిన్‌లోకి వెళ్లాక ఎడిట్ ఆప్షన్ రాకపోవడం ఎవరి తప్ప?

స్లాట్ క్యాన్సలేషన్ అమౌంట్‌ల జాప్యంపై కలెక్టర్లు ఎందుకు దృష్టి పెట్టడం లేదు?

## విజయదశమి అందరికీ
# విజయాలు చేకూర్చాలి



2 లో..

జగిత్యాల జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయుధ, వాహన పూజలు

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** విజయదశమి పండుగ ప్రజలకు అన్ని రంగాల్లో విజయం చేకూర్చాలని ఎస్పీ ఆకాంక్షించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలోని ఆర్మడు రిజర్వ్ విభాగంలో సోమవారం జిల్లా ఎస్పీ ఆయుధ పూజ, వాహన పూజ నిర్వహించారు.



## రామగుండం బి పవర్ హౌస్‌లో
# అగ్నిప్రమాదం



16 లో..

## కేంద్ర బలగాల అధికారులు, సిబ్బందితో
# బ్రీఫింగ్ సెషన్ నిర్వహణ

### కమీషనరేట్ ఎన్నికల బందోబస్తులో 230 మంది సిఆర్‌పిఎఫ్ మహిళా కమాండోలు

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** రామగుండం పోలీస్ కమీషనరేట్ కార్యాలయంలో సెంట్రల్ ఆర్మడ్ పోలీస్ ఫోర్మ్ (సిఎపిఎఫ్), రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీసు అధికారులతో రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరీ బ్రీఫింగ్ సెషన్ సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు.



2వ పేజీలో...

# విజయదశమి అందరికీ విజయాలు చేకూర్చాలి

మొదటి పేజి తురువాయి..



ఈ సందర్బంగా దుర్గా దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విజయదశమి పర్వదినోత్సవం అందరికీ సుఖ సంతోషాలు కలిగించాలని ఆకాంక్షించారు. పూజ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలో ప్రభాకర్‌రావు, భీమ్‌రావు, డిఎస్పీలు వెంకటస్వామి, రవీంద్రకుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ జానీ మియా, రామకృష్ణ, వేణు, టౌన్ ఇన్స్పెక్టర్ నటేష్, ఎస్బీ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు, ఆర్ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ధరణితో రైతులకు తప్పని తిప్పలు

మొదటి పేజి తురువాయి..



భూమి రిజిస్ట్రేషన్ పేరున రైతుల దగ్గర నుండి వేలు, లక్షలు వసూలు చేస్తూ అనివార్య కారణాల వల్ల రిజిస్ట్రేషన్ క్యాన్సల్ చేసుకొన్న రైతుల అమౌంట్‌లకు మేము బాధ్యులము కాదు అంటూ మండల తహసిల్దార్‌లు, ధరణి జిల్లా అధికారులు చెప్పడమేంటని రైతులు వాపోతున్నారు? అలాంటప్పుడు మండల తహసీల్దార్‌లు సబ్‌రిజిష్టర్ హోదాలో రిజిస్ట్రేషన్‌లు ఎందుకు చేస్తున్నట్లని ప్రశ్నిస్తున్నారు? ధరణి ఏర్పడ్డాక నియమించబడ్డ ధరణి జిల్లా అధికారులు సైతం మాకు సంబంధం లేదు అన్నట్లు మాట్లాడితే మరి ఎవరితో తమ బాధలను చెప్పుకోవాలని రైతులు అవేదన చెందుతున్నారు. ధరణి పోర్టల్ ఏర్పడి ఇప్పటి వరకు మూడు సంవత్సరాలు గడిచినా స్లాట్ క్యాన్సలేషన్ ఎమౌంట్‌ల జాప్యంపై కలెక్టర్లు ఎందుకు దృష్టి పెట్టడం లేదని రైతులు ప్రశ్నిస్తున్నారు? సబ్‌రిజిష్టర్ హోదాలో రిజిస్ట్రేషన్‌లు చేస్తున్న మండల తహసీల్దార్‌లు సైతం స్లాట్ క్యాన్సలేషన్ ఎమౌంట్‌లు పడవు అని చెప్పడం ఏంటని రైతులు ప్రశ్నిస్తున్నారు? భూమి రిజిస్ట్రేషన్ కొరకు మీసేవకు వచ్చిన రైతులకు ధరణి పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ చేస్తే అనివార్య కారణాల వలన ఏదైనా తప్పు సంభవిస్తే దానిని మీసేవ ఆపరేటర్‌లు సరిచేసుకొవటానికి ఎడిట్ ఆప్షన్‌ను ఇవ్వాలి. రిజిస్ట్రేషన్‌ను పూర్తి చేసి స్లాట్ బుక్ చేసి తహసీల్దార్ కార్యాలయానికి పంపిస్తే అక్కడ ధరణి ఆపరేటర్ దానిని వెరిఫై చేయకుండా డైరెక్టుగా తహసీల్దార్ లాగిన్‌లోకి పంపిస్తే దానిలో చిన్న లోపం కారణంగా రిజిస్ట్రేషన్ ఆగిపోతే దానికి ధరణి పోర్టల్‌లో మరల ఆ లోపాన్ని సరిదిద్దుకోవడానికి ఎడిట్ ఆప్షన్ ఇవ్వకపోగా ఆ రిజిస్ట్రేషన్‌ను క్యాన్సల్ చేసుకోమనడం చాలా బాధాకరం. ఎడిట్ ఆప్షన్ ఇస్తే ఆ లోపాన్ని సరిదిద్ది మరల రీస్లాట్ చేసి ఆ రిజిస్ట్రేషన్‌ను పూర్తి చేయవచ్చు కాని అలా కాకుండా ఆ స్లాట్‌ను క్యాన్సల్ చేసి కొత్త స్లాట్‌ను బుక్ చేసుకొని రమ్మనడం వలన పొరపాటును సరిదిద్దుకొనే వెసలుబాటు ధరణి పోర్టల్‌లో లేకపోవడం విచారకరం. ఇలాంటి సమయంలో ఎడిట్ ఆప్షన్‌ను చూపించని ధరణి పోర్టల్‌ను జనాల మీదకు వదిలి, రిజిస్రేషన్ టైంలో డబ్బులు లాక్కొని, స్లాట్ క్యాన్సల్ చేసుకుంటే ఆ డబ్బులను త్వరితగతిన తిరిగి ఇవ్వకపోగా ఆ డబ్బులకు మేము బాధ్యులము కాదంటే ఎట్లా? ఆ డబ్బులను మీసేవ ఆపరేటర్లు గవర్నమెంట్ ఎకౌంట్‌లోకి కదా పంపించింది? వారి స్వంత ప్రయోజనాలకు ఆ డబ్బులను వాడుకోలేదు కదా? అలాంటప్పుడు సదరు రైతు ఆ డబ్బులను తిరిగి ఇవ్వమంటే మీసేవ ఆపరేటర్ ఎక్కడినుంచి తీసుకువచ్చి ఇస్తాడు? మీసేవ ఆపరేటర్ బ్రతుకు దెరువుకు రూ.200 వస్తాయని రిజిస్ట్రేషన్ చేస్తే, అనివార్య కారణాల వలన ఆ రిజిస్ట్రేషన్ ఆగిపోతే గవర్నమెంట్‌కు పంపించిన ఆ డబ్బులను (రూ.1,51,193) మీసేవ ఆపరేటర్‌ను ఇవ్వమంటే ఎలా? సదరు రైతు నుండి రిజిస్ట్రేషన్ టైంలో తీసుకొన్న డబ్బులను స్లాట్ క్యాన్సల్ చేశాక తిరిగి ఇవ్వకపోవడం గవర్నమెంట్ తప్పు? ఈ డబ్బులకు సబ్‌రిజిష్టర్ హోదాలో రిజిస్ట్రేషన్‌లు చేస్తున్న తహసీల్దార్‌లు, జిల్లా ధరణి అధికారులు, కలెక్టర్‌లు బాధ్యత వహించాలి? ఒక బాధ్యతా యుతమైన హోదాలో ప్రజల కొరకు పనిచేయాల్సిన వీరు ఇలాంటి సమస్యలను గవర్నమెంట్ దృష్టికి తీసుకువెళ్లి సాధ్యమైనంత త్వరగా రైతుల డబ్బులను రైతులకు ఇప్పించాల్సింది పోయి ఆ డబ్బులకు మేము బాధ్యులము కాదు? గవర్నమెంట్ నుండి ఆ డబ్బులు వస్తాయో రావో తెలియదు అనడం తలదించుకోవాల్సిన విషయం. ధరణి పోర్టల్ ఏర్పడి దాదాపు మూడు సంవత్సరాలు గడిచినా ధరణి పోర్టల్‌లో ఉన్న చిన్న చిన్న లోపాలను గవర్నమెంట్ దృష్టికి తీసుకెళ్లక పోవడం అలాగే స్లాట్ క్యాన్సలేషన్ డబ్బులను త్వరగా ఇప్పించపోవడం చూస్తుంటే వీరికి వారి వృత్తి పట్ల కనీస బాధ్యత కూడా లేదా అని రైతులు ప్రశ్నిస్తున్నారు? ఇకనైనా వీరు వారి వృత్తి పట్ల బాధ్యత వహించి స్లాట్ క్యాన్సలేషన్ డబ్బులను త్వరగా ఇప్పించాలని రైతులు వేడకుంటున్నారు.

### రైతు తెడ్ల సమ్మయ్య : సీతంపేట గ్రామం



నేను మానాన్నకు చెందిన నాలుగు ఎకరాల ఆరు గుంటల భూమిని రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి మీసేవకు వెళ్లి రిజిస్ట్రేషన్ టైంలో గవర్నమెంటుకు రూ.1,51,193 చెల్లించాను. ధరణిలో ఎడిట్ ఆప్షన్ లేని కారణంగా చిన్న పొరపాటును సరిదిద్దుకోలేకపోవడం వలన ఆ రిజిస్ట్రేషన్ ఆగిపోయింది. తహసీల్దార్ ఆ రిజిస్ట్రేషన్‌ను క్యాన్సల్ చేసుకోవాలని చెప్పగా ఆ రిజిస్ట్రేషన్‌ను క్యాన్సల్ చేసుకొన్నాను. కాని ఆ డబ్బులు ఇంత వరకు నా ఎకౌంట్లో పడలేదు. ఆ డబ్బులు వస్తాయో రావో తెలియక తీవ్ర మనస్తాపానికి గురి అయ్యాను. మాది నిరుపేద కుటుంబం నేను ఆ డబ్బులను అప్పు చేసి తీసుకున్నాను. ఆ డబ్బులు రాకపోతే ఇల్లందకుంట తహసీల్దార్ కార్యాలయం ముందు పురుగుల మందు సేవించి చావాల్సిన పరిస్థితి. దయచేసి మండల తహసీల్దార్, జిల్లా ధరణి అధికారులు, కలెక్టర్‌లు నా డబ్బులను నాకు త్వరగా ఇప్పించి నన్ను నా కుటుంబాన్ని కాపాడాలని కోరుకుంటున్నాను.

# బిఆర్ఎస్ పార్టీతోనే సిగరేణి మనుగడ

## - నాయకుల వెల్లడి

**గోదావరిఖని, ప్రభాతవార్త:** తెలంగాణకు ఉపాధినిచ్చే సింగరేణి సంస్థను కంటికి రెప్పలా బిఆర్ఎస్ పార్టీ కాపాడుకుంటున్నదని బిఆర్ఎస్ పార్టీ రామగుండం నియోజక వర్గ అసెంబ్లీ ముఖ్య అతిథికార ప్రతినిధి మాదాసు రామ్మూర్తి, అధికార ప్రతినిధి తోడేటి శంకర్ గౌడ్ అన్నారు. మంగళవారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. 2003 నాటికి సింగరేణి సంస్థలో కార్మికుల సంఖ్య 20వేల మందికి కుదించాలని లక్ష్యంగా నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళికల రూపొందించిందని గుర్తు చేశారు. బిఆర్ఎస్ పార్టీ కార్మికుల పక్షం వహించి, ఉపాధికల్పనకు పెద్దపల్లి వేసి 16వేల పైగా డిపెండెంట్ ఉద్యోగాలను కల్పించడం జరిగిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పదేళ్ల అధికారంలో ఉండి చంద్రబాబు నాయుడు రద్దు చేసిన డిపెండెంట్ ఉద్యోగాన్ని పునరుద్ధరించలేదని విమర్శించారు. కాంగ్రెస్ అనుబంధ ఐఎన్‌టియుసి నాయకులు ఓసిపి 5కు మద్దతు ఇచ్చిన విషయం మర్చిపోకూడదని పేర్కొన్నారు. ఓసిపి ఫైవ్ ఏర్పాటుకు అంగీకరించి, కాంట్రాక్టు ఉద్యోగాలు, ఎంవిటిసిలో శిక్షణ పేరిట కాంగ్రెస్‌కు చెందిన ప్రజాప్రతినిధులు లబ్ధి పొందారని అన్నారు. సింగరేణి అధికారుల ప్రాపకంతో పలు ప్రయోజనాలను కూడా పొందారని పేర్కొన్నారు. భారత దేశంలోకి విదేశీ సాంకేతిక పరిజ్ఞానాన్ని తీసుకు వచ్చి కార్మికుల పొట్ట కొట్టింది కాంగ్రెస్ పార్టీ అనే విషయాన్ని ప్రజలు మరిచి పోరాదని అన్నారు. కమీషన్లకు కక్కుర్తి పడి దేశంలోని బొగ్గు బ్లాక్‌లను బడా కాంట్రాక్టర్లకు కట్టబెట్టింది కాంగ్రెస్ పార్టీ అని విమర్శించారు. సింగరణిలో ప్రైవేట్ కాంట్రాక్టర్లు రాకుండా అడ్డుకున్నది బిఆర్ఎస్ పార్టీ కోల్ బెల్ట్ ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు అనే విషయాన్ని గుర్తు చేశారు. ప్రజల కోసం పని చేసే బిఆర్ఎస్ పార్టీని రాబోయే ఎన్నికల్లో ఆదరించాలని వారు పిలుపునిచ్చారు. విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పిటి.స్వామి, నడిపల్లి మురళీధర్ రావు, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు, అధికార ప్రతినిధులు పర్లపల్లి రవి, మెతుకు దేవరాజు, చల్లగురుగుల మొగిలి, రత్నాకర్ రావు, జక్కుల తిరుపతి, నిట్టూరి రాజు, సంతోష్, సతీష్, ఈదునూరి కిరణ్ తదితరులున్నారు.

## కేంద్ర బలగాల అధికారులు, సిబ్బందితో

# బ్రీఫింగ్ సెషన్ నిర్వహణ

మొదటి పేజి తురువాయి..





రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన అన్ని విధుల్లో కేంద్ర బలగాలు రామగుండం కమీషనరేట్ పోలీసులతో కలిసి ఎన్నికల ముందు, పోలింగ్ రోజు, ఎన్నికల తరువాత ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నియంత్రించడమే లక్ష్యంగా, ఓటర్లకు భయాందోళనకు అవకాశం లేకుండా తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వేయడంలో భరోసా కల్పించడంలో భాగంగా ఫ్లాగా మార్చ్, రూట్ మార్చ్‌లు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల రోజు, ఎన్నికల తరువాత బందోబస్తు విధులు నిర్వర్తించాలని, ఎన్నికల రోజు ఎల్‌డబ్ల్యూఇ పోలింగ్ స్టేషన్లు, క్రిటికల్ పోలింగ్ స్టేషన్‌లలో స్టాటిక్ బందోబస్తు, మిగతా ఫోర్స్ రూట్ బందోబస్తు, అత్యవసర పరిస్థితి సమయంలో విధులు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఎస్ఎస్‌టి టీమ్స్ డ్యూటీలు, ఎల్‌డబ్ల్యూఇ ఏరియాలో ఏరియా డామినేషన్, కార్డెన్ అండ్ సర్చ్ ఆపరేషన్స్, విధుల గురించి వారికి వివరించారు. కీలకమైన పాయింట్‌ల వద్ద సెంట్రల్ ఫోర్స్ సిబ్బంది ఉంచడం జరుగుతుందని అన్నారు. కేంద్ర బలగాలు ఉండటానికి సరైన వసతి ఏర్పాట్లు చేయాలని, వారితో కలిసి పని చేయాలని ఎసిపిలను ఆదేశించారు. కమీషనరేట్ ఎన్నికల బందోబస్తులో 230 మంది సిఆర్‌పిఎఫ్ మహిళా కమాండోలు పని చేస్తున్నారని తెలిపారు. ఈ సమావేశంలో పెద్దపల్లి డిసిపి చేతన, మంచిర్యాల డిసిపి సుధీర్ కేకన్, ఎఆర్ అడిషనల డిసిపి రియాజ్, అడిషనల్ కమాండెంట్ దినేష్ కుమార్, డిప్యూటీ కమాండెంట్ మాంజిమా కురియా కోసే, అసిస్టెంట్ కమాండెంట్ మంజూల, సంఘ మితిరై, దీపిక, ఎసిపిలు పెద్దపల్లి ఎడ్ల మహేష్, గోదావరిఖని ఎసిపి తులా శ్రీనివాస్, మంచిర్యాల ఎసిపి తిరుపతి రెడ్డి, బెల్లంపల్లి ఎసిపి సదయ్య, జైపూర్ ఎసిపి మోహన్, టాస్క్‌ఫోర్స్ ఎసిపి మల్లారెడ్డి, ట్రాఫిక్ ఎసిపి నర్సింహులు, వెంకటేశ్వర్లు, ఎఆర్ ఎసిపిలు మల్లికార్జున్, సుందర్ రావు, సిఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో సంబురాలు

**కోరుట్ల, ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఎమె ్మల్యే అభ్యర్థిగా ఎంపీ ధర్మపురి అరవింద్‌ను బీజేపీ అధిష్టానం ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ స్థానిక నాయకులు అంబేడ్కర్ చౌరస్తా వద్ద టపాసులు కాల్చి సంబురాలు జరుపుకున్నారు. స్థానిక అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే శాసన సభ ఎన్నికల్లో ఎమె ్మల్యేగా ధర్మపురి అరవింద్‌ను భారీ మెజార్టీతో గెలుపించుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి ఇందూరి తిరుమలవాసు, జిల్లా కార్యవర్గ సభ్యులు సుదవేని మహేష్, కౌన్సిలర్ మాడవేని నరేష్, పట్టణాధ్యక్ష, కార్యదర్శులు దాసరి రాజశేఖర్, పోతుగంటి శ్రీనివాస్, మొలుమూరి రాజమురళి, చిరుమల్ల ధనుంజయ్, బీజేవైయం అధ్యక్షుడు కలాల సాయిచందు, నాయకులు రాజేందర్, నారాయణరెడ్డి, వెంకటస్వామి, గంగాధర్, రంజిత్, శ్రవణ్, వెంకటేష్, నవీన్, సాయిప్రసాద్, ప్రకాష్ సంతు, నగేష్, చాంద్‌పాషా, గోపాల్, మల్లేష్, తిరుపతి, మణికంత, రమణ, ప్రశాంత్, అశోక్, సాంబయ్య, మల్లేశం, శంకర్, శేఖర్, గంగరాజం, రాజ్‌కుమార్‌లు పాల్గొన్నారు.



## కాంగ్రెస్‌లో చేరిన బిఆర్‌ఎస్ మైనారిటీ నాయకులు



గోదావరిఖని, ప్రభాతవార్త.
రామగుండం కార్పొరేషన్ 14వ డివిజన్‌కు ఎల్కలపల్లికి చెందిన పలువురు బిఆర్‌ఎస్ పార్టీ మైనారిటీ నాయకులు మంగళవారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి బూర్ల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ వైస్ ప్రెసిడెంట్ ఎండీ గౌస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీ రామగుండం నియోజక వర్గ అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ సమక్షంలో వారు పార్టీలో చేరగా, వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో ఎండి.మొహిత్, కలీం, ఇమ్రాన్, సిరాజ్, అజీం, నసీం బేగ్, మజీద్, మజర్, సమీద్, సజీద్, ఆసిఫ్, సాగర్, అబ్దుల్ ఖాదర్ తదితరులు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రాజ్‌ఠాకూర్ మాట్లాడుతూ మైనారిటీ కుటుంబాలకు అండగా నిలిచే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. రాష్ట్రంలో రాక్షస పాలన నడుస్తుందని, ప్రతి ఒక్కరూ బిఆర్‌ఎస్, బిజెపి పార్టీలకు బుద్ధి చెప్పాలని కోరారు. మైనారిటీలకు 12శాతం రిజ్వేషన్ ఇస్తానని చెప్పి కెసిఆర్ మోసం చేశారని అన్నారు. రానున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతీ పేద కుటుంబానికి న్యాయం జరుగుతుందని తెలిపారు. ప్రతీ ఒక్కరూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ రామగుండం ప్రధాన కార్యదర్శిగా సాగర్



గోదావరిఖని, ప్రభాతవార్త.
యువజన కాంగ్రెస్ రామగుండం నియోజక వర్గ ప్రధాన కార్యదర్శిగా సాగర్ ప్రభును నియమిస్తూ యువజన కాంగ్రెస్ రామగుండం నియోజక వర్గ అధ్యక్షులు నజీం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు మంగళవారం రామగుండం నియోజక వర్గ కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ చేతుల మీదుగా ఈ నియామకపు ఉత్తర్వులను అందజేశారు.

## దుర్గామాతను దర్శించుకున్న కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రాజ్‌ఠాకూర్

గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరిఖని కళ్యాణ్ నగర్‌లోని రాజస్థాన భవన్ వద్ద ఏర్పాటు చేసిన దుర్గామాతను మంగళవారం రామగుండం కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మాట్లాడుతూ దుర్గామాత ఆశీర్వాదంతో రామగుండం ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. 25 సంవత్సరాలుగా ఈ ప్రాంత ప్రజ సమస్యలపై పోరాటం చేస్తున్నానని, చేతి గుర్తుకు ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు.

## దుర్గామాతను దర్శించుకున్న ఎంపిటిసి దంపతులు

ముత్తారం, ప్రభాతవార్త.
ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామంలోని ఎల్లమ్మ గుడి వద్ద నెలకొల్పిన దుర్గామాతను గ్రామ ఎంపిటిసి దొడ్డ గీతారాణి బాలాజీ దంపతులు మంగళవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మరోమారు మంథని ఎమ్మెల్యేగా దుద్దిళ్ల శ్రీధర్‌బాబు భారీ మెజారిటీతో గెలవాలని, అడవి శ్రీరాంపూర్ గ్రామ ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఈ సందర్భంగా దుర్గామాతను వారు వేడుకున్నారు.

## మై గిఫ్ట్ ఆధ్వర్యంలో సన్మానం



చందుర్తి, ప్రభాతవార్త.
చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామంలో మై గిఫ్ట్ సంస్థ ఆధ్వర్యంలో ఇటీవల ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన యువతను ఆర్మీ అధికారి పెరిక రాజు మంగళవారం సన్మానించారు. ప్రభుత్వ ఉద్యోగం పొందిన ఊరు యువకులు, పలు కోర్సుల్లో ర్యాంకులు సాధించిన యువకులను మైగిఫ్ట్ సంస్థ ఆధ్వర్యంలో సన్మానం నిర్వహించారు. అలాగే అలై బలై కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పేరుక రాజు మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదివి ప్రభుత్వ కొలువులు సాధించడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా సంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాస్, విద్యా కమిటీ చైర్మన్ పూదూరి రాజిరెడ్డి, నాయకులు భైరగోని రమేష్, సంపనూరి మల్లేశం గౌడ్, మహేష్, శ్రీకాంత్, సమీర్, ప్రశాంత్ మై గిఫ్ట్ సంస్థ సభ్యులు, క్రీడ విజ్ఞాన వేదిక సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మల్యాలగడ్డలో పట్ట పగలే దొంగతనం






చందుర్తి, ప్రభాతవార్త.
చందుర్తి మండలం మల్యాలగడ్డ గ్రామంలో చందుర్తి మండల కేంద్రానికి వెళ్లే రహదారిలో సానియా కిరాణం షాపులో మంగళవారం పట్టణ పగలు గుర్తు తెలియని దొంగలు చొరబడి 50వేల నగదును అపహరించారు. మహమ్మద్ ఫక్రొద్దీన్ అనే వ్యక్తి గ్రామంలో కిరాణం షాపు నిర్వహిస్తున్నాడు. ఇందులో గ్రామ మసీద్‌కు సంబంధించి నగదు 30వేలు, అలాగే తన సొంత డబ్బులు 20వేలు షాపులో భద్ర పరచగా, దొంగతనం జరిగిందని బాధితుడు తెలిపాడు. ఫక్రుద్దీన్ భోజనం కోసం ఇంటికి వెళ్లగా, దుకాణం వెనుక వైపున తలుపులు పగలగొట్టి నగదును అపహరించారు. అలాగే షాపులో కొన్ని వస్తువులను కూడా ఎత్తుకెళ్లినట్లు బాధితుడు తెలిపాడు. చూసిన వ్యక్తులే దొంగతానికి పాల్పడ్డట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. సంఘటన స్థలానికి చందుర్తి పోలీసులు చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## లింగంపేటలో కుక్కలదాడిలో పలువురికి తీవ్ర గాయాలు





చందుర్తి, ప్రభాతవార్త.
చందుర్తి మండలం లింగంపేట గ్రామంలో పిచ్చికుక్కల దాడిలో పలువురికి గాయాలు అయ్యాయి. గ్రామానికి చెందిన దుమాల రియాన్స్ (3), శ్రీరాముల సత్యవ్వ (50), మడిపల్లి భారత (55), అభినయ (18), సూత్రం రమ్య (25) అనే వారికి కుక్కల దాడిలో తీవ్ర గాయాలు అయ్యాయి. దసరా పండుగ రోజున కుక్కల దాడిలో గాయాలు అయ్యియి. దసరా పండుగ రోజున కుక్కల దాడిలో పలువురు తీవ్రంగా గాయపడటం కలిసి వేసింది. గ్రామంలో గత కొద్ది రోజుల నుంచి పిచ్చి కుక్కల బెడద తీవ్రమైందని గ్రామస్తులు తెలిపారు. తీవ్రంగా గాయపడ్డ రియాన్స్, సత్తవ్వను చికిత్స నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇప్పటికైనా కుక్కల బెడద నుంచి రక్షించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో ఎడ్ల బండ్ల ర్యాలీ



వేములవాడ, ప్రభాతవార్త.
విజయదశమిని పురస్కరించుకొని వేములవాడలో బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ ఆధ్వర్యంలో సోమవారం ఎడ్లబండ్ల ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన రహదారులు, పురవీధుల గుండా జంబి గద్దె వరకు ర్యాలీ కొనసాగింది. ఈ ర్యాలీలో బిజెపి శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా దసరా రోజు ఎడ్ల బండ్ల ర్యాలీ చేపడుతున్నామని తెలిపారు. నియోజక వర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని స్వామివారిని వేడుకున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, పట్టణ అధ్యక్షులు సంతోష్ బాబు, నాయకులు ముప్పిడి శ్రీనివాస్, హరీష్, శ్రీనివాస్, హనుమాన్లు తదితరులున్నారు.

## ఘనంగా దసరా పండుగ వేడుకలు

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలంలో దసరా పండుగ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. మండలంలోని అన్ని గ్రామాల్లో గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో దసరా వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. బండపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, వెంకటేశ్వర స్వామిని గ్రామంలో పల్లకిలో ఊరేగించారు. అలాగే మిగతా గ్రామాలకు కూడా ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఒకరికొకరు జంబిని పంచుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఎలాంటి ఘర్షణలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

## జయదుర్గాదేవి ఆలయంలో చండీ హోమం నిర్వహించిన మంత్రి, ఎమ్మెల్యే

గోదావరిఖని, ప్రభాతవార్త.



విజయ దశమిని పురస్కరించుకొని గోదావరిఖని జయ దుర్గాదేవి ఆలయంలో సోమవారం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ స్నేహలత దంపతులు, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ చండీ హోమం నిర్వహించారు. అమ్మవారి దయతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్నారు.

## కుటుంబ కలహాలతో మనస్తాపం చెంది యువకుడి ఆత్మహత్య

**చిగురుమామిడి, ప్రభాతవార్త :** చిగురుమామిడి మండల కొండాపూర్ గ్రామానికి చెందిన గూడెం లోకేష్ (33) అనే యువకుడు కుటుంబ కలహాల నేపథ్యంలో భార్యతో గొడవపడి కుటుంబ మనస్పర్థల వలన జీవితంపై విరక్తి చెంది తన ఇంటి వరాండాలో కట్టిన ఊయలకు ఉన్న చీరతో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకొని చనిపోయినట్లు ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఎస్సై బండి రాజేష్ తెలిపారు. ఎస్సై మాట్లాడుతూ మృతుడి తండ్రి గూడెం సాయిలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మృతుడికి ఒక కొడుకు ఉన్నాడు.



# అంగరంగా వైభవంగా విజయదశమి వేడుకలు



రుద్రంగి, ప్రభాత వార్త: రుద్రంగి మండల కేంద్రంతో పాటు మానాల, బడితండా వివిధ గ్రామాలలో విజయ దశమి వేడుకలు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలో దసరా వేడుకల సందర్భంగా ప్రహ్లాద పర్వతంపై వెలిసిన శ్రీ లక్ష్మి నరసింహ స్వామివారు కోవెల పై నుండి ఊరేగింపుగా వెళ్ళి ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన జమ్మి వద్దకు చేరుకుని ఆనవాయితీగా వస్తున్న జమ్మి పూజ నిర్వహించారు. అక్కడ నుండి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారు గ్రామంలో నెలకొల్పిన దుర్గామాతను మేళతాళాల నడుమ ఊరేగించారు. ఊరేగింపులో మహిళల కోలాటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన జమ్మి ఉత్సవానికి స్వామివారు చేరుకోగానే సర్పంచ్ తర్రె ప్రభలత మనోహర్, ఎంపిపి గంగం స్వరూప మహేష్, జడ్పిటిసి గట్ల మీనయ్య, సెస్ డైరెక్టర్ ఆకుల గంగారం పూజారులు జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజ చేశారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన రావణాసురిడి బొమ్మను దుర్గామాత చేతుల మీదుగా దహనం చేశారు. అనంతరం ఒకరికి ఒకరు జమ్మి ఆకు ఇచ్చి ఆలింగనం చేసుకుంటూ దసరా పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. గ్రామంలో నెలకొల్పిన దుర్గామాత విగ్రహాలను మేళతాళాల నడుమ ఊరేగింపుగా తీసుకువెళ్ళి బతుకమ్మ కుంటలో నిమజ్జనం చేశారు. మానాల గ్రామంతో పాటు బడితండా గ్రామంలో దసరా వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. దసరా పండుగ సందర్భంగా మహిళలు, యువకులు, చిన్నారులు నూతన వస్త్రాలను ధరించి దసరా సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. ఎలాంటి సంఘటనలు జరగకుండా ఎస్ఐ రాజేష్ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు మంచె లావణ్య రాజేశం, చెప్యాల ప్రవళిక సంజీవ్, జమీలా భేగం, శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయ కమిటి చైర్మన్ కొమురె శంకర్, సర్పంచులు అల్లూరి మానస, గుగులోతు మాలిబాయి, ఉప సర్పంచ్ మాలోతు కోటిబాయి, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చేశా.. ఆశీర్వదించండి: మంత్రి కొప్పుల

## కార్యకర్తలే పార్టీకి కొండంత అండ



పెగడపల్లి - ప్రభాతవార్త : ఆరుసార్లు ఆశీర్వదించి అసెంబ్లీకి పంపినందుకు ధర్మపురి నియోజకవర్గాన్ని మంత్రిగా అన్నివిధాలా అభివృద్ధి చేశానని, మరోసారి ఆశీర్వదిస్తే అంతకుమించిన అభివృద్ధి చేసి రుణం తీర్చుకుంటానని, రాబోయే శాసన సభ ఎన్నికలలో బిఆర్ఎస్‌కు మంచి మెజార్టీ అందించి తనను ఆశీర్వదించాలని మంత్రి, ధర్మపురి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ అన్నారు. మండల కేంద్రం పెగడపల్లిలో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు మంత్రికి ఘన స్వాగతం పలికారు. మహిళలు ఆయనకు నుదిట తిలకం దిద్ది ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన ఇంటింటా తిరుగుతూ బిఆర్ఎస్‌కు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. తన పదవి కాలంలో 14 ఎళ్ల నుంచి చేపట్టిన అభివృద్ధి పనుల గురించి ఆయన ప్రజలకు తెలిపారు. మంత్రి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు, మురికి కాలువలు, సంఘ భవనాలు, వైకుంఠధామాలు నిర్మించామని, పల్లె ప్రకృతి వనాలు అందుబాటులోకి తెచ్చామన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశంలో ఇప్పటి వరకు ఏ రాష్ట్రంలో కూడ అమలు కావటం లేదని తెలిపారు. ఎన్నికలు వచ్చాయంటే కొందరు నాయకులు ప్రజాక్షేత్రంలోకి వచ్చి హడావుడి చేస్తారని ప్రజలు వారిని నమ్మి మోసపోవద్దన్నారు. అంతకముందు నందగిరి, శాలపల్లి నుండి నాయకులు, కార్యకర్తలు మంత్రి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు లోక మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి బండి వెంకన్న, జడ్పీటీసీ కాసుగంటి రాజేందర్ రావు, ఎంపీపీ గోలి శోభ సురేందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ గాజుల గంగాధర్, పెగడపల్లి, నంచర్ల వ్యవసాయ సహకార సంఘాల అధ్యక్షులు వోరుగంటి రమణరావు, మంత్రి వేణుగోపాల్, రైతుబంధు సమితి మండల అధ్యక్షులు ఉప్పుగండ్ల నరేందర్ రెడ్డి, నాయకులు కోరుకంటి రాజేశ్వర్ రావు, మేరుగు శ్రీనివాస్, బొమ్మెన స్వామి, మాదారపు కర్ణాకర్ రావు, తాటిపాముల రాజు, గండ్ర ప్రవీణ్ రావు, బాలసాని శ్రీనివాస్ గౌడ్, గాజుల రాకేష్, రాజిరెడ్డి, ఐలేని సాగర్ రావు, తోడేటి లోకేష్ యాదవ్, ఉమ్మెంతుల భాస్కర్ రెడ్డి, ఇనుగండ్ల కరుణాకర్ రెడ్డి, ఉప్పులంచ లక్ష్మణ్, బాలసాని శ్రీనివాస్ గౌడ్, మందపెల్లి అంజయ్య, నామ సురేందర్ రావు, పూల్లూరి సత్యనారయణ, సాయిని రవి, ఇనుగండ్ల మోహన్ రెడ్డి, అందె వెంకటేశం, వెల్మ సత్యనారయణ రెడ్డి, ఇస్లావత్ రవి నాయక్, రాచకొండ ఆనంద్, పెద్ది రమేష్, రహీం, బోగ లక్ష్మీ నారయణ, పలుమారు విజయ్ యాదవ్, షేక్ షకీల్, సోల్లేటి సంతోష్, పోసుగోటి శాంతపురావు, బత్తుల ప్రదీప్, బొమ్మెన సుధాకర్, కామాద్రి ఆరుణ్, సంజీవ రెడ్డి, నాగుల రాజశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గార్యంటి పథకాలతో ప్రజల్లో కాంగ్రెస్ పార్టీ



పెగడపల్లి - ప్రభాతవార్త : ఆరు గార్యంటి పథకాలతో కాంగ్రెస్ పార్టీ ప్రజలలోకి వెళ్తుందని ఓటర్లు ఆశీర్వదించి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ధర్మపురి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం లింగాపూర్ సర్పంచ్ ఈరెల్లి శంకర్, కాంగ్రెస్ బీసీ సెల్ మండల అధ్యక్షులు పూసాల తిరుపతి, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ ఓరుగల శ్రీనివాస్ ఆధ్వర్యంలో శాలపల్లి, లింగాపూర్, పెగడపల్లి గ్రామాల నుండి నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు, వారిని కండువా కప్పి పార్టీలోకి లక్ష్మణ్ కుమార్ ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు బుర్ర రాములు గౌడ్, నాయకులు భాస్కర్, మల్లారెడ్డి, రాజేందర్, రాకేష్ తదితరులు ఉన్నారు.

## అంగరంగ వైభవంగా దసరా వేడుకలు

మహబూబాబాద్ రూరల్, ప్రభాతవార్త: మండలంలోని పలు గ్రామాల్లో దసరా వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు. ఉదయం నుండి కోలాహలంగా ఆయా గ్రామాల్లో ప్రజలు జమ్మిపూజ నిర్వహించారు. గ్రామాల్లోని దేవినవరాత్రుల సందర్భంగా మండలంలోని సోమ్లతండాలో ఘనంగా జరుపుకున్నారు. ప్రతి ఒక్కరు హారతి ఇచ్చి పూజా కార్యక్రమాల్లో నిర్వహించారు. దసరా వేడుకల సందర్భంగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి ఎలాంటి అవాంచనీయ సంఘటనలు లేకుండా బందోబస్తు ఏర్పాటు చేసినట్లు రూరల్ ఎస్సై రామ్‌చరణ్ తెలిపారు.

కోరుట్ల వార్త

## కొండగట్టులో వాహనాల పూజల ఆదాయం రూ. 2.67 లక్షలు

మల్యాల, ప్రభాత వార్త: ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి సన్నిధిలో విజయదశమి సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి నూతన వాహనాలు కొనుగోలు చేసిన వారు అంజన్న సన్నిధిలో తమ వాహనాలకు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ద్విచక్ర వాహనాల పూజల ద్వారా 52,400, ఆటో పూజల ద్వారా 5400, నాలుగు చక్రాల ద్వారా 1 లక్ష 1600, లారీ, బస్సుల పూజల ద్వారా 35,300, ట్రాక్టర్ పూజల ద్వారా 73,000లు మొత్తం రూ. 2 లక్షల 67 వేల 600 ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు.

-- 28న మధ్యాహ్నం ఆలయం మూసివేత......

ఈనెల 28న శనివారం చంద్రగ్రహణం ఉన్నందున మధ్యాహ్నం రెండు గంటలకు కొండగట్టు అంజన్న ఆలయం మూసి వేయడం జరుగుతుందని, తిరిగి 29న ఆదివారం ఉదయం 5 గంటలకు సంప్రోక్షణ అనంతరం ఆలయం తెరిచి భక్తులకు సేవలు యథావిధిగా కొనసాగించడం జరుగుతుందని భక్తులు గమనించాలని ఆలయ అధికారులు తెలిపారు.

## వేములవాడలో వైభవంగా దసరా వేడుకలు



వేములవాడ, ప్రభాతవార్త: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో సోమవారం వైభవంగా దసరా నవరాత్రి వేడుకలు జరిగాయి. శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో 9 రోజులుగా దేవీ నవరాత్రి ఉత్సవాలు కన్నుల పండుగగా నిర్వహించారు. ప్రతి రోజూ వివిధ రూపాలలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. 9వ రోజు శ్రీ మహాలక్ష్మి రాజరాజేశ్వరి దేవీ అలంకారంలో అమ్మవారిని అలంకరించారు. ఉత్సవాలలో భాగంగా ఉదయం స్వామివారికి మహన్యాస ఏకాదశ రుద్రాభిషేకం గావించారు. అమ్మవారికి శ్రీ సూక్తం శ్రీ దుర్గా సూక్తం ద్వారా లలితా సహస్ర నామ అష్టోత్తర సహిత పూజలు చేశారు. దసరా వేడుకల్లో భాగంగా ఉదయం ఆలయంలో ఆయుధ పూజ నిర్వహించారు. ఆయుధ పూజ అనంతరం భక్తులకు స్వామివారి దర్శన ప్రవేశం కల్పించారు. అనంతరం 10 గంటల 30 నిమిషాలకు పూర్ణాహుతి చేశారు. ఉదయం మహాలక్ష్మి ఆలయం, జంబి గద్దె వద్ద జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం శ్రీ రాజరాజేశ్వరుడు పార్వతీ దేవీ అనంత పద్మనాభ స్వామిలకు శమీ పూజ గావించారు. ఆలయంలో నిత్య పూజలు, అభిషేకాలు రాత్రి జరిపిన నిషి పూజాతో నవరాత్రులు ముగిసాయి. ఉత్సవ మూర్తులను పట్టణ పుర వీధుల గుండా ఊరేగించారు. దసరా సందర్భంగా భక్తులు, పట్టణ ప్రజలు స్వామివారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. వాహనాలకు వాహన పూజ జరిపించుకున్నారు.

## పాత కక్షలతో ఆర్ఎంపి డాక్టర్‌పై బీర్ సీసాలతో దాడి

వేములవాడ, ప్రభాతవార్త: దసరా పండుగ రోజు వేములవాడ మున్సి పాలిటీ పరిధిలోని శాత్రాజ్పల్లి గ్రామంలో ఆర్ఎంపిపై దాడి జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం అదే గ్రామానికి చెందిన గుడిసె కరుణాకర్, దిలీప్‌లు పాత కక్షల నేపథ్యంలో గుడిసె తిరుపతి అనే వ్యక్తిపై బీరు సీసాలు, బండరాళ్లతో దాడి చేసి గాయపరిచారు. దీంతో తిరుపతికి తీవ్ర గాయాలై రక్తస్రావం కాగా, స్థానికులు ఆసుపత్రికి తరలించారు. బాధితుడి తండ్రి లింగయ్య ఇచ్చిన ఫిర్యాదు ఆధారం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ పాత కక్ష నేపథ్యంలో చట్టాన్ని చేతిలోకి తీసుకొని దాడులు చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తగాదాలు ఉంటే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని తెలిపారు.

# జగిత్యాల టిడిపి టిక్కెట్టుకై కొండయ్య ధరఖాస్తు




**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**
జగిత్యాల అసెంబ్లీ స్థానంలో టిడిపి అభ్యర్థిగా తనకు టిక్కెట్టు కేటాయించాలని టిడిపి జిల్లా నాయకులు,యాదవ హక్కుల పోరాట సమితి జగిత్యాల జిల్లా ఉపాధ్యాక్షులు బత్తుల కొండయ్య యాదవ్ మంగళవారం ధరఖాస్తు చేసుకున్నారు.హైదరాబాద్ లోని ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌కు వెళ్లి కొండయ్య యాదవ్ తెలంగాణ తెలుగుదేశం రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ కార్యాలయ సిబ్బంది సమద్ భాషాకు తన ధరఖాస్తును అందజేశారు.జగిత్యాల జిల్లాలో యాదవ్ సామాజిక వర్గం మెజార్టీ ఎక్కువగా ఉందని అందులోనూ జగిత్యాల నియోజకవర్గంలోనూ బలంగా ఉందన్నారు. దీనికితోడు స్థిరమైన టిడిపి ఓటు బ్యాంక్ కూడా జగిత్యాలలో పోటీ చేసే టిడిపి అభ్యర్థికి లాభం చేస్తుందన్నారు.తన ధరఖాస్తును పరిశీలించి తనకు అవకాశం కల్పించాలని కొండయ్య యాదవ్ కోరారు.

## ఘనంగా అమ్మవారి ఊరేగింపు



**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :**
కనకదుర్గా సేవా సమితి ఆధ్వర్యంలో అష్టలక్ష్మి దేవాలయ ఆవరణలో నిర్వహిస్తున్న దుర్గా శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా భారీ జనసందోహం అత్యంత వైభవంగా అమ్మవారు జంబిగద్దె వద్ద గత ఏడు సంవత్సరాలుగా సామాజిక బాధ్యతలో భాగంగా ఈ సంవత్సరం మహిషాసురున్ని డబ్బు,మందుకు అమ్ముడు పోవద్దని తెలిపే మహిషాసుర మర్దన చేసి ఊరేగింపుగా టవర్ సర్కిల్ మీదుగా మోతె తటకంలో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మాతలు,భవానీ దీక్ష స్వాములు,భక్తులు మంగళహారతులచే భక్త కీర్తనల మధ్య ఊరేగింపు సాగిందని కనకదుర్గా సేవా సమితి సభ్యులు తెలిపారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్‌కుమార్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**
జగిత్యాల పట్టణ సుతారిపెట్‌కి చెందిన రిటైర్డ్ వెటర్నరీ డాక్టర్ ఎంఎ రావుఫ్ మరణించగా వారి కుటుంట సభ్యులను పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.వెంట కో ఆప్షన్ సభ్యులు రియాజ్ మామ,అమీన్ ఉల్ హాసన్,ప్యాక్స్ చైర్మన్ సాగర్‌రావు,మహమ్మద్ ఖాన్,మోయిన్,జమీల్,శాజీ ఫిరోజ్,అష్ఫర్‌ఖాన్,మిసాక్‌అహ్మద్,మైనార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**ఎండపల్లి,ప్రభాతవార్త :**
జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం రాజారాంపెల్లి,ఉండేడ గ్రామాల నుండి 100కు పైగా యువత,గ్రామస్తులు మంగళవారం రోజున జగిత్యాల జిల్లా డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ మాజీ జెడ్పి చైర్‌పర్సన్ సమక్షంలో కాంగ్రెస్‌పార్టీలో చేరారు.ఈ సందర్భంగా లక్ష్మణ్‌కుమార్ వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో వెల్గటూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శైలేంధర్‌రెడ్డి,మాజీ సింగిల్ విండో చైర్మన్ గోపాల్‌రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్,అధికార ప్రతినిధి విజయ్, సర్పంచ్ లచ్చయ్య,రమేష్,లక్ష్మణ్,గెల్లు శ్రీను, వెంకటస్వామి, పాలోజు శ్రీనివాస్, మహేష్, సాయి, సంజీవ్, అశోక్, సుశీల్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యోగులకు,పెన్షనర్లకు 185 నెలల డిఎ బకాయిలు పెండింగ్

టి పెన్షనర్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్రంలోని ఉద్యోగులకు,పెన్షనర్లకు 185 నెలల డిఎ బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు.ఈ మేరకు తమ రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపి వారి దృష్టికి తెచ్చి మంజూరు చేయాలని కోరామన్నారు.మంగళవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని టాస్కా కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు.ఈ బకాయిల్లో కరోనా సాకుతో 54 నెలలు అరియర్స్ జనవరి 2020,జూలై 2020,జనవరి 2021 మాఫీ చేసారు.జూలై 2018 నుండి జూలై అక్టోబర్ 2023 వరకు 185 నెలలు డిఎ బకాయిలు అంటే ఒక్కో ఉద్యోగికి,పెన్షనర్ సగటున 2 లక్షలు పైగా నష్టం కలిగిందని మంజూరు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని తమ రాష్ట్ర అసోసియేషన్ కోరిందన్నారు.

## రాజారాంపల్లిలో సద్దుల బతుకమ్మ సంబరాలు



**ఎండపల్లి,ప్రభాతవార్త :**
జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం రాజారాంపల్లి గ్రామంలో అక్షర స్కూల్ ఆవరణంలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు నిర్వహించారు.ఎంపిటిసి గాజుల మల్లేషం ఆవరణలో నిర్వహించారు.గ్రామ పంచాయతీ ఆవరణలో కూడా నిర్వహించారు.వివేకానంద మహిళలు సద్దుల బతుకమ్మతో ఘనంగా నిర్వహించి,ఉదయం నుండి మహిళలు ఉపవాసాలతో బతుకమ్మను రంగురంగుల పూలతో పేర్చి మహిళా మణులు ఎంతో సంతోషంగా దాండియా కోలాటాలతో బతుకమ్మ సంబరాలు నిర్వహించి తదితర ప్రాంతాల్లో నిమజ్జనం చేశారు.

## అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిఆర్‌ఎస్‌లో చేరికలు

ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**
జగిత్యాల పట్టణ 12,30 వార్డుకి చెందిన 50 మంది జగిత్యాల మండలం వెల్దుర్తి నుండి మల్లేషం తదితరులు కాంగ్రెస్ నాయకులు బాబా ఖురేషి,అజీజ్ ఖురేషి ఆధ్వర్యంలో బిఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిఆర్‌ఎస్ పార్టీ కార్యాలయం మోతె రోడ్డులో పార్టీలో చేరగా పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.ఈ కార్యక్రమంలో నాయకులు ఖాజిమ్‌ాలి,దుమాల రాజ్‌కుమార్,మ్యాకల పవన్, ఫిరోజ్, అమీన్‌ఉల్ హాసన్,ఖాదర్,సమీర్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## గుట్ట రాజేశ్వర స్వామి ఆలయంలో సాయిబాబాకు పాలాభిషేకం

చేసిన ఎమ్మెల్యే సంజయ్‌కుమార్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**
జగిత్యాల పట్టణ గుట్ట రాజేశ్వరస్వామి ఆలయంలో సాయిబాబాకు పాలాభిషేకం చేసి,ప్రత్యేక పూజలు చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్,కౌన్సిలర్ బాలె లతశంకర్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి రూ.21,500 ఆర్థిక సాయం




**జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :**
శ్రీ లక్ష్మి గణేష్ సేవా మందిరం యొక్క సభ్యుల ఆధ్వర్యంలో ధర్మపురిలో అగ్నికి ఆహుతి అయిన చెట్ల మహేష్ కూతురు అల్లుడు వారి ఇల్లు షాపు మొత్తం అగ్నికి ఆహుతి అయినది సేవ హృదయంతో శ్రీ లక్ష్మి గణేష్ సేవా సంఘం సభ్యులను అందరం కలిసి మంగళవారం 21500 రూపాయలు వీరి కుటుంబానికి అందజేయడం జరిగింది.

## సాయి బాబాకు పాలాభిషేకం చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**
జగిత్యాల పట్టణ సాయిబాబా ఆలయంలో సాయిబాబాకు పాలాభిషేకం చేసిన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్,కౌన్సిలర్‌లు అల్లె గంగసాగర్,ప్రేమలత సత్యం,నాయకులు,నాగుల కిషన్‌గౌడ్,మనాల కిషన్,శ్రీనివాస్‌గౌడ్,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# రూ.3కోట్ల విలువచేసే బంగారం పట్టుకున్న పోలీసులు

*రఘునాథపల్లి, అక్టోబరు 24 ప్రభాతవార్త :*



ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా ఎన్నికల కోడ్ ఉల్లంఘించి బంగారం తరలిస్తున్న వాహనాన్ని స్టేషన్‌ఘన్‌పూర్ ఏసీపీ ఎస్. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సీఐ సట్ల రాజు, రఘునాథపల్లి రూరల్ సీఐ ఎడవెల్లి శ్రీనివాసరెడ్డి, ఎస్ఐ చాగర్ల రఘుపతి కలిసి కోమల్ల టోల్‌ప్లాజా వద్ద సోమవారం పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... హైదరాబాద్ నుంచి బీవీసీ లాజిస్టిక్ చెందిన టీఎస్08 యుజీ8122 నెంబరుగల వాహనంలో టైటాన్ గోల్డ్‌షాప్స్, మలబార్ గోల్డ్ షాప్స్‌కు సంబంధించిన బంగారాన్ని ఎలక్షన్ కమిషన్ నుంచి ఎటువంటి ముందస్తు అనుమతులు లేకుండా తరలిస్తుండగా కోమల్ల టోల్‌ప్లాజా వద్ద తనిఖీ చేస్తున్న పోలీసులు పట్టుకున్నట్లు తెలిపారు. ఇందులో టైటాన్ కంపెనీకి సంబంధించిన 2506.56గ్రాములు కాగా, దీని విలువ ఒక కోటి 55లక్షల 4వేల 623ఉండగా, మలబార్ గోల్డ్‌కు సంబంధించి 2934.836గ్రాముల బంగారం ఉండగా దీని విలువ ఒకకోటి 54లక్షల 48వేల 66రూపాయలు ఉందని, మొత్తం కలిపి బంగారం విలువ ఐదుకిలోల 441గ్రాములు పోలీసులు పట్టుకోవడం జరిగిందని తెలిపారు. దీని విలువ మొత్తం మూడుకోట్ల 9లక్షల 53వేల 250రూపాయలుగా గుర్తించడం జరిగిందన్నారు. ఈ బంగారాన్ని స్వాధీనం చేసుకున్న పోలీసులు ఐటీ డీపార్ట్‌మెంట్‌కు పంపించడం జరుగుతుందని తెలిపారు. దీనిపై పోలీసులు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## వైభవంగా దసరా పర్వదిన వేడుకలు

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేకమైన దసరా పర్వదిన వేడుకలను జనగామ జిల్లాప్రజలు అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు. ఈసందర్భంగా ఆలయాలలో వాడ వాడన పెద్దలు పూజరుల సమక్షంలో శమీ పూజలు నిర్వహించి ఒకరినొకరు జమ్మి పంచకుని అలైబలై తీసుకుంటు దసరా శుభాకాంక్షలు చెప్పుకున్నారు. అదేవిధంగా జనగామ పోలీస్‌స్టేషన్‌లో సీఐ ఎలబోయిన శ్రీనివాస్‌యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆయుధ పూజకు జనగామ డీసీపీ సీతారాం, ఏసీపీ కె.దేవేందర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా మంగళవారం బతుకమ్మ కుంటలో నిర్వహించిన దసరా పర్వదినం సందర్భంగా రావణసుర దహనం కార్యక్రమానికి బీఆర్ఎస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లారాజేశ్వర్‌రెడ్డి, జనగామ ఎమ్మెల్యేముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున లింగయ్య, మార్కెట్ కమిటీచైర్మన్ బాల్దె సిద్దిలింగం, కౌన్సిలర్లు, ఇతర ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## పెంబర్తి చెక్‌పోస్టును తనిఖీచేసిన సీపీ

*జనగామ, అక్టోబరు 24 ప్రభాతవార్త :*



తెలంగాణ శాసనసభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ వరంగల్ కమిషనరేట్ పోలీసులు క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు వరంగల్ పోలీస్ కమిషనర్ సిద్ధమయ్యారు. ఇందులో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ సోమవారం అర్ధరాత్రి జనగామ జిల్లా పెంబర్తి గ్రామశివారులో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈ తనిఖీల్లో కేంద్ర బలగాలు, స్థానిక పోలీస్ సిబ్బంది వాహనాల తనిఖీల తీరును పోలీస్ కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈసందర్భంగా చెక్‌పోస్టు సిబ్బంది నిర్వర్తించాల్సిన విధులపై పోలీస్ కమిషనర్ చెక్‌పోస్టు సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ జనగామ రైల్వేస్టేషన్‌లో పోలీసులు నిర్వహిస్తున్న తనిఖీలను పర్యవేక్షించారు.

## జనగామ పోలీస్‌స్టేషన్‌లో ఘనంగా ఆయుధ పూజ

*జనగామ టౌన్, అక్టోబరు 24 ప్రభాతవార్త :*



దసరా పండుగను పురస్కరించుకుని జనగామ పోలీస్‌స్టేషన్‌లో ఘనంగా ఆయుధ పూజను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జనగామ సీఐ ఎలబోయిన శ్రీనివాస్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై ఆయుధాలకు ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం శమీ వృక్షం వద్ద సీఐ శ్రీనివాస్ పూజలు నిర్వహించడంతోపాటు పోలీస్ అధికారులు, సిబ్బందికి శమీవృక్షపత్రాలు, మిఠాయిలను అందచేసి దసర పండుగ శుభాకాంక్షలు తెలియచేశారు. ఈసందర్భంగా సీఐ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ చెడుపై మంచి విజయం సాధించిన విజయానికి గుర్తుగా విజయదశమి పండుగను నిర్వమించుకుంటున్నామని, సమాజంలో చెడు పారద్రోలేందుకు పోలీసులు నిరంతరం కృషి చేస్తుందని, ప్రతీ ఒక్కరూ తాము తలపెట్టిన పనులను విజయవంతంగా పూర్తిచేయాలని ప్రజలందరికి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు సృజన్, అరుణ్, మాచర్ల శ్వేత, తిరుపతి, ఏఎస్ఐ మనోహర్‌తోపాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రవణా నక్షత్రం సందర్భంగా స్వామివారి కళ్యాణం

*చిల్పూర్, అక్టోబరు 24 ప్రభాతవార్త :*

చిల్పూర్ మండలం చిల్పూర్ గుట్ట శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి సన్నిధిలో స్వామివారికి అత్యంత వైభవంగా హోమం, సువర్ణ పుష్పాలతో పాదపద్మారాధన సేవలు అత్యంత వైభవంగా భక్తులకు కన్నుల విందుగా అర్చకులు నిర్వహించారు. ఆలయ ఈవో బి.లక్ష్మీప్రసన్న, ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, కిరణ్మయి దంపతులు ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు సౌమిత్రి రంగాచార్యులు, కృష్ణమాచార్యులు, బ్రాహ్మణపల్లి రవీందర్‌శర్మ, ఆలయ సిబ్బంది రమేష్, వీరన్న, విశాల్, రాజశేఖర్, భక్తులు హాజరై తీర్థప్రసాదములు స్వీకరించారు. అనంతరం అన్నదానం కార్యక్రమాన్ని హైదరాబాద్ వాస్తవ్యులు లాలం కార్తక్ చక్రవర్తి, రమాదేవి కుటుంబ సభ్యులు నిర్వహించారు.



# మెట్‌పల్లి వార్త

## యువతి మృతికి కారణమైన నిందితుని అరెస్టు

*తిమ్మాపూర్ ప్రభాత వార్త:*

తిమ్మాపూర్ మండలం పోలంపల్లి గ్రామానికి చెందిన ఓ యువతి మృతికి కారణమైన వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎల్.యం.డి ఎస్.ఐ ప్రమోద్ రెడ్డి తెలిపారు. వారి కథనం మేరకు పోలంపల్లికి చెందిన రాపర్తి స్వామీ, అలియాస్ శ్యాం అదే గ్రామానికి చెందిన యువతితో తాను దిగిన ఫోటోను తనఫోన్ స్టేటస్ పెట్టి యువతికి వచ్చిన సంబందాన్ని చెడగొట్టడంతో మనస్దాపానికి గురైన యువతి గతంలో క్రిమిసంహారక మందు సేవించింది. చిక్సిత పొందుతూ మరణించింది. ఈ ఘటనలో యువతి మృతికి కారణమైన స్వామిని అరెస్టు చేసి నిందితున్ని సోమవారం కోర్టులో హాజరుపరిచినట్లు ఎస్సై ప్రమోద్‌రెడ్డి తెలిపారు.

## అశ్వవాహనంపై స్వామి ఊరేగింపు

*సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :*



శ్రీలక్ష్మి వేంకటేశ్వర స్వామి అలయంలో ఘనంగా బ్రహోత్సవాలు నిర్వహిస్తున్నారు. సోమవారం రోజున అలయంలో 8గంటలకు హోమము, 11.30 కళ్యాణం, రాత్రి 8గంటలకు స్వామివారిని పూర వీధులలో హంస వాహనంపై ఊరేగింపు నిర్వహించారు. మంగళవారం ఉదయం 9గంటలకు సింహ వాహనంపై స్వామి వారిని ఊరేగింపు నిర్వహించారు. సాయంత్రం అశ్వ వాహనంపై స్వామి వారిని గాంధి చౌక్ మీదుగా మానేరు తీరంలో ఏర్పాటు చేసిన శమి దర్శనము నిర్వహించారు. రాత్రి 9 గంటలకు గజవాహనంపై స్వామి వారిని ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అలయ కమిటి చైర్మన్ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## లింగాలఘణపురం పోలీస్‌స్టేషన్‌లో ఆయుధపూజ

*జనగామ, అక్టోబరు 24 ప్రభాతవార్త :*

దసరా ఉత్సవాలలో భాగంగా లింగాలఘణపురం మండలంలోని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో పురోహితుడు అవ్వారు ఉమానాథ్‌శర్మ ఆయుధ పూజ, వాహనాలపూజ, శమీవృక్షానికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈసందర్భంగా బాణాసంచా కాల్చి సిబ్బందికి మిఠాయిలు పంపిణీచేసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది వీరన్న, నరసయ్య, బాబు, భాస్కర్, నరేష్, ఉపేందర్ పాల్గొన్నారు.

## బతుకమ్మ పండుగలో మహిళలకు బహుమతుల ప్రధానం

*రఘునాథపల్లి, అక్టోబరు 24 ప్రభాతవార్త :*

మండలంలోని మండేలగూడెం గ్రామంలో జరిగిన సద్దుల బతుకమ్మ ఉత్సవాలలో ఎంపికైన ఆకర్షణీయమైన బతుకమ్మలకు పొన్నాల వీరమ్మ మనుమడు పొన్నాల సంధ్య నాగరాజు దంపతులు పొన్నాల ప్రతాప్ చేతులమీదుగా సోమవారం బహుమతులు ప్రధానం చేశారు. ప్రథమ బహుమతి ఆరే యాదలక్ష్మీ, గాదె సిద్దెంకి, వసంత, చిలుపూరి లలిత, గనిపాక కవి,త పల్లపు అంజమ్మ, ద్వితీయ బహుమతులను డ్యాగల లత, గాదె సిద్దెంకి కవిత, చిలూపూరి కావేరి, బోనాసి రేణుక, పల్లపు లాస్య, తృతీయ బహుమతిని పరిశ రజిత, ఆకుల చంద్రకళ, పొనగంటి ఇందిర, పల్లపు మమత గెలుచుకున్నారు. అలాగే బతుకమ్మ పాటలు పాడినవారు కొట్టె వెంకటమ్మ, డ్యాగల మల్లమ్మ, డ్యాగల సరోజన, మడుపు దేవేంద్ర, బోనాసి అరుణ, పల్లపు చంద్రమ్మ గెలుచుకున్నారు. పొన్నాల నాగరాజు కుటుంబానికి గ్రామసర్పంచ్ ఉత్తెపు ఉమారాణి సత్యనారాయణ, ఉపసర్పంచ్ పుప్పాల వేణుకుమార్, పాల్గొన్నారు.

# దసరా దెబ్బకు ఆకాశనంటిన అల్లంవెల్లుల్లి ధరలు

## అల్లం 150రూపాయలకు కిలో, వెల్లుల్లిపాయలు 280 రూపాయలకు కిలో..





**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** నిత్యం సమాజంలో నిత్యవసర వస్తువుల ధరలు పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఏ ఒక్క వస్తువు కూడా అందుబాటు ధరలలో లభించడం లేదు అన్నది అతిశేయుక్తి కాదు. పాలక ప్రభుత్వాల పాలన లోపంలో అజామాయిషీ లేకుండా పోయిందా..? లేక వస్తువు ఉత్పత్తి తగ్గిపోయిందా..? గత నాలుగు రోజులుగా సద్దుల బతుకమ్మ, దసరా పర్వదినాలలో తెలంగాణ ప్రజలు నాన్‌వెజ్ వంటకాలకు అధిక ప్రాధాన్యతనిస్తారు. గత సెప్టెంబర్ నెలలో కిలో అల్లం 100 రూపాయలకు లభించగా, ఇప్పుడు కిలో 150 రూపాయలకు కిలో లభిస్తుంది. 120 రూపాయలకు కిలో ఉన్న వెల్లుల్లిపాయలు, ఒక్కసారిగా 280రూపాయలకు కిలో లభిస్తుండడంతో ప్రజలు తీవ్ర నిరాశకు గురయ్యారు. దసరా పూట మసాలా వస్తువులతో మజా చేద్దామన్న నాన్‌వేజ్ ప్రియులకు అల్లంవెల్లుల్లి ధరలు పేద ప్రజలకు అందుబాటులో లేకుండా పోయాయి. వ్యాపారులు మధ్యలో సృష్టిస్తున్న కృత్రిమ కొరతనా..? లేక వ్యవసాయదారులు వస్తువు ఉత్పత్తిలో వెనుకబాటుతనమా..? తెలియదు కానీ, అధికార యంత్రాంగం మాత్రం నిత్యవసర వస్తువుల ధరల పెరుగుదలపై దృష్టి సారించడంలేదని సర్వత్ర నిరసన వ్యక్తం అవుతున్నాయి.

# ఘనంగా దసరా వేడుకలు..



**వీణవంక, ప్రభాత వార్త:** వీణవంక మండల కేంద్రంతో పాటు మండలంలోని 26 గ్రామాల్లో సోమవారం దసరా వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని వేద పండితులు ఆధ్వర్యంలో గ్రామస్తులు ఊరేగింపుగా వెళ్ళి జమ్మి పూజలు నిర్వహించి కంకణాలు అందజేసి ఒకరినొకరు శుభాకాంక్షలు తెలపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, జడ్పిటిసి వనమాల సాధవ రెడ్డి, సర్పంచులు, ఎంపిటిసిలు, వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు. వీణవంక మండల కేంద్రంలో దసరా సందర్భంగా చెడు పై మంచి సాధించడాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్సీ పాడి ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ నీల కుమార్ రావణసుర వధ కార్యక్రమాన్ని ఏర్పాట్లు చేయగా సాయంత్రం వీక్షించేందుకు వచ్చిన వందలాది మంది నడుమ ఎమ్మెల్సీ ముఖ్య అతిథిగా హాజరై రావణసుర వధను గావించి అనంతరం ఆయన ప్రసంగించారు. వీణవంక మండల కేంద్రంతో పాటు మండలంలోని 26 గ్రామాల్లో మంగళవారం దుర్గామాత నిమజ్జన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మహిళలు, యువకులు, పెద్దలు డప్పుచప్పుళ్ళు, నృత్యాల మధ్య ఊరేగింపుగా తరలివెళ్ళగా కాగా వీణవంక మండల కేంద్రంలో ఎమ్మెల్సీ, బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి సతీమణితో మాత ఊరేగింపు వేడుకల్లో పాల్గొన్నారు. వీణవంక మండల కేంద్రం తో పాటు పలు ఏర్పాటు చేసుకున్న దుర్గామాత మండపానికి ఎమ్మెల్సీ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి విరాళంగా పంపించగా ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, జడ్పిటిసి వనమాల సాధవా రెడ్డిలు, నిర్వాహకులు అందజేశారు.

# జమ్మికుంటలో అంగరంగ వైభవంగా విజయ దశమి వేడుకలు



**జమ్మికుంట, ప్రభాత వార్త:** జమ్మికుంట పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో అంగరంగ వైభవంగా విజయదశమి వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రామస్తులు, వివిధ కులాల పెద్దలు, మహిళలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని శమీ వృక్షాన్ని ప్రతిష్టింపచేసి శమీ వృక్షానికి పురోహితులు పూజలు జరిపి తదనంతరం పరస్పరంగా ఒకరికొకరు అభినందనలు తెలుపుకున్నారు. జమ్మికుంట పట్టణంతో పాటు జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లిలో సాయినాథ్ యూత్ అసోసియేట్స్ నిర్వహించిన జమ్మి పూజ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, మున్సిపల్ వైస్ చైర్పర్సన్ దేశిని స్వప్న కోటి, కౌన్సిలర్లు పొనగంటి మల్లయ్య, పొన్నగంటి రాము, పొన్నగంటి సారంగం, శ్రీపతి నరేష్ గౌడ్, పొన్నగంటి విజయలక్ష్మి, పాతకాల రమేష్, స్వరూప శ్రీహరి, పిట్టల శ్వేత రమేష్, దేశిని రాధా సదానందం, గాజుల భాస్కర్, గ్రామ సర్పంచులు, ఎంపిటిసిలు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళా సోదరీమణులు వందలాది మంది ప్రజల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

శ్రీ లక్ష్మి చెన్నకేశవ ఆలయంలో దుర్గాదేవి నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా ఆలయ కమిటీ, ప్రజల ఆధ్వర్యంలో వేద బ్రాహ్మణులచే అంగరంగ వైభవంగా జమ్మి పూజ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో గురుస్వామి మాగంటి భాస్కర్, ఆకుల రాజేందర్, ఆకుల మహేందర్, ముదాం తిరుపతి, మోహన్, ఆకుల రామన్న, ఐలేష్, చుక్క ప్రవీణ్, కైలాసకోటి గణేష్, మారముల శ్రీనివాస్, ధరణి మధుకర్, మాజీ సర్పంచ్ మద్దూరి శంకరయ్య, మహేంద్ర చారి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా 'శ్రీసాయి' 105వ పుణ్యతిథి వేడుకలు

## సాయి నామ స్మరణతో మారుమ్రోగిన ఆలయం

**కోరుట్ల, ప్రభాతవార్త**

రెండవ షిర్డీ క్షేత్రంగా విరాజిల్లుతున్న కోరుట్ల శ్రీసాయి ఆలయంలో సాయి బాబా 105వ పుణ్యతిథి వేడుకలు వైభవంగా 'శ్రీసాయి' పుణ్యతిథి వేడుకలు వైభవంగా జరిగాయి. కోరుట్లలోని సాయి క్షేత్రంలో విజయదశమి తెల్లవారి ప్రతి సంవత్సరం జరిగే సాయి పుణ్యతిథి సందర్భంగా ఆలయంలో నిర్వహించే ఈ వేడుకకు సుమారు 20వేల మంది భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ఉత్సవంలో భాగంగా సాయి మూలవిరాట్టుకు సుప్రభాత సేవతో పాటూ పంచామృతాభిషేకాలు, ప్రత్యేక అర్చనలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. కాకడ హారతితో కార్యక్రమాలు మొదలు కాగా శేజారతితో పుణ్యతిథి వేడుకలు ముగిసాయి. శాంతి యజ్ఞం, సాయి సచ్చరిత్ర, విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణాలు, భజనలు నిర్వహించారు. మధ్యాహ్నం 12గంటలకు పల్లకి సేవ చేపట్టారు. కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు దంపతులు వేడుకల్లో పాల్గొని ప్రత్యేక అభిషేకార్చనలు నిర్వహించి, అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. అలాగే కోరుట్ల నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ఆలయానికి



విచ్చేసిన ప్రముఖులకు ఆలయం పక్షాన స్వామివారి శేషవస్త్రాలు, ప్రసాదం అందించి సన్మానించారు. కాగా లడ్డు, పులిహోర, పూజా, అర్చన టికెట్ల ద్వారా రూ. 2లక్షల 1వెయ్యి 580 ఆదాయంగా సమకూరింది. కాగా సాయి జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కోరుట్ల సీఐ ప్రవీణ్‌కుమార్, ఎస్సై కిరణ్‌కుమార్ నేతృత్వంలో పోలీస్ సిబ్బంది రక్షణ చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు, పలు పార్టీల నాయకులు, పరిసర ప్రాంతవాసులు, భక్తులు పాల్గొన్నారు.

# జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ ఎస్‌సి సెల్ అధ్యక్షునిగా ప్రభుదాస్..



**జమ్మికుంట, ప్రభాత వార్త:** జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షునిగా గొట్టె ప్రభుదాస్‌ను నియమించారు. జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షునిగా ప్రభుదాస్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఎస్సి సెల్ పట్టణ శాఖ అధ్యక్షుడిగా పదవి బాధ్యతలు అప్పగించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో జమ్మికుంట పట్టణంలోని 30 వార్డుల్లో కమిటీలు వేసి సోనియా గాంధీ అభయహస్తం ద్వారా ఆరు గ్యారంటీలు ప్రతి గడపగడపకు తీసుకుళ్ళామని, కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మైనార్టీ సెల్ చైర్మన్ సలీం పాషా, వార్డు అధ్యక్షులు చిన్నింటి నాగేంద్ర, రొమాల రాజ్ కుమార్, జియావుత్ అలీలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దుర్గామాత ఊరేగింపు, నిమజ్జనం



**కమలాపూర్, ప్రభాత వార్త:** దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలో కనకదుర్గ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో దుర్గామాతను ప్రతిష్ఠించగా సోమవారం అమ్మవారి నిమజ్జనోత్సవం ఘనంగా నిర్వహించారు. డిజే పాటలతో యువతి, యువకులు నృత్యాలతో చిన్నారుల కోలాటాలతో గ్రామ వీధుల గుండా దుర్గామాత ఊరేగింపు అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని టెంకాయలతో దుర్గామాతను దర్శించుకున్నారు. దుర్గామాత నిమజ్జనం సందర్భంగా అమ్మవారి లడ్డును వేలంపాట నిర్వహించారు. లక్కీ డ్రా ద్వారా పట్టు వస్త్రాలను భాషబోయిన సునీత, రమేష్ దక్కించుకున్నారు. అనంతరం దుర్గామాతను గూడూరు గ్రామ చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో కనకదుర్గ యూత్ అసోసియేషన్ సభ్యులు, భక్తులు, గ్రామ ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా దసరా వేడుకలు..

**కమలాపూర్, ప్రభాత వార్త:** కమలాపూర్ మండలంలోని అన్ని గ్రామాలలో దసరా పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. గూడూరు గ్రామంలో దసరా పండుగ వేడుకలను గ్రామ సర్పంచ్ అంకతి సాంబయ్య, ఎంపిటిసి లక్ష్మీ రవీందర్, ఉప సర్పంచ్ శ్రీను, గ్రామ పాలకవర్గం, అన్ని కుల సంఘాల పెద్ద మనుషులు ఆధ్వర్యంలో దసరా పండుగ వేడుకలు నిర్వహించారు. అందులో భాగంగా భూలక్ష్మి వద్ద ప్రత్యేక పూజలు చేశారు. తర్వాత ఆయుధ పూజ చేశారు. అనంతరం గ్రామ కొట్టాల వద్ద ఏర్పాటు చేసిన జమ్మికొమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఒకరికొకరు జమ్మిని పంచుకుని దసరా పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. తర్వాత ఊరేగింపుగా డప్పుచప్పుళ్ళ మధ్య శివాలయం వద్దకు వెళ్ళి శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సాంబయ్య, ఎంపిటిసి లక్ష్మీ రవీందర్, గ్రామ పాలకవర్గం గ్రామ కుల సంఘాల పెద్ద మనుషులు, పోలీస్ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ఇక్కడ మమకారంతో.. అక్కడ ప్రతికారంతో.. రెండు చోట్ల ఈటల రాజేందర్ పోటి









**- సర్వత్ర చర్చోపచర్చలు.. ఆనాడు ఈ ఇద్దరి మధ్య అగాథం సృష్టించింది ఎవరు..?**
**- ఈ ప్రతికార యుద్ధంలో.. మునిగేదేవరో.. తేలేదేవరో**

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** రాజకీయాలలో.. శాశ్వత శత్రువులుగానీ, శాశ్వత మిత్రులు గానీ ఉండరు కాక ఉండరు అన్నది నానుడి.. ఆనాడు వారి ఇద్దరు ఒక తల్లి కడుపులో పుట్టిన బిడ్డలు కాకున్న.. తెలంగాణ తల్లి సాధన కోసం అలుపెరగని ప్రజా ఉద్యమాలు చేసిన తెలంగాణ బిడ్డలు వీరిద్దరు.. ఎక్కడ ఎవరి మనస్సు కలుక్కుమన్నదో.. ఎవరు తొందర పడ్డారో.. ఈ నాలుగున్నర కోట్ల జనాలకు నేటికి తెలియని తెలంగాణ చీకటి రహస్యం. 2018 అసెంబ్లీ సాధారణ ఎన్నికలలో ఈటల రాజేందర్‌ను హుజురాబాద్ స్థానంలో ఓడించడానికి కుట్రలు పొందిందేవరు..? కూకటి వేళ్లతో రాజకీయాల నుండి పీకేయాలన్నది మరెవరో..? నేటికి అంతచిక్కని రహస్యాలే.. చివరి క్షణంలో రెండోవ సారి మంత్రి పదవి ఈటల రాజేందర్‌కు కట్టబెట్టిన.. కరోనా కాలంలో ఆ వైరస్‌లో కలిసిపోతారనుకున్నారు. పగున్నవారిని తిడితే.. బ్రమ ఉన్నవారికి తాకుతుందంటారు. ఆయనకు అక్కడ మంచిపేరే వచ్చింది. ఏం జరిగిందో.. ఏలా జరిగిందో.. అన్నతమ్ముళ్లలాగా కలిసి ఉన్న ముఖ్యమంత్రి కేసీఆర్, హుజురాబాద్ నియోజకవర్గంలో జరిగిన ప్రధాన నాలుగు బహిరంగ సభల్లో ఈటల రాజేందర్ నా తమ్ముడు.. నా కుడిభుజం.. అని ప్రజలకు పరిచయం చేసిన సందర్భాలు అనేకం. ఇంతలో ప్రగతిభవన్‌కు, ఈటల రాజేందర్ శామీర్‌పేటలో నిర్మించుకున్న కొత్త భవనం మధ్య ఎక్కడ పొరబొచ్చాలు వచ్చాయో.. అంచలంచలుగా దూరం అవుతూ వచ్చారు. ఈ ఇద్దరు మధ్యన పొగబెట్టిన ఆ ఘనులు ఎవ్వరో.. ? పొమ్మనలేక పొగపెడితే.. ఎలుకల చిచ్చుకు ఇళ్లు కాలిపోయినట్లు అన్నకు కోపం కట్టలు తెంచుకొచ్చింది.. కుడిభుజమైన తమ్ముడు.. పంతాలకు, పట్టింపులకు ఘటికుడు. అలిగి బయటికి వచ్చేసారు. నాటి నుండి నేటికి జరుగుతున్న పరిణామాలు పాటక లోకానికి విధితమే. హుజురాబాద్ నియోజకవర్గంలో 2001నుండి కమలాపూర్‌లో పుట్టి పెరిగిన బిడ్డగా తెలంగాణ ఉద్యమంలో ఈ ప్రాంతంలో సంబంధాలను పురుడు పూసుకున్న ఈటల రాజేందర్ 20సంవత్సరాల కాలంలో ఇంతింతై వటిడింతై అన్నట్లుగా.. మానవ సంబందాలపై ప్రత్యేకమైన దృష్టి సారించి, నియోజకవర్గంలోని 60వేల పై చిలుకు కుటుంబాలతో పాలలో నీళ్లలాగా కలిసిపోయి, సత్స సంబదాలను ఏర్పరుచుకున్నాడు. అది బిఆర్ఎస్ పార్టీ అయిన, బిజెపి పార్టీ అయిన, ఇంకా ఏ పార్టీ అయిన స్వతంత్ర్య అభ్యర్థిగా నిలబడ్డ విజయం సాదించే దిశగా ఈ ప్రాంతంలో జవసత్వాలను నింపుకున్నాడు. ఇప్పుడు భారతీయ జనతా పార్టీకి, హుజురాబాద్ నియోజకవర్గంలో పార్టీ పరంగా అంత బలం లేనప్పటికి, ఆయన సొంత బలాన్నే నమ్ముకుని, ప్రజలపై ఉన్న మమకారంతో ఇక్కడ పోటికి.. ఏ పార్టీతోనైనా ఢీ అంటే ఢీ అంటున్నారు.

**అక్కడ ప్రతికారంతో పోటీ..** తెలంగాణ ఉద్యమంలో ఉద్యమమే ఆయుదంగా.. తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా కలిసిపోయే క్రమంలో ఈటల రాజేందర్ తమ లెఫ్ట్‌భావాలకు అనుగుణంగా తెలంగాణ ఉద్యమ రథసారధి కల్వకుంట్ల చం ద్రశేఖర్‌రావుతో మమేకమైపోయారు. ఈటల రాజేందర్ తెలంగాణ ఉద్యమ పార్టీలో ఉద్యమకారుడిగా పనిచేసి, ఉద్యమ పార్టీ రాజకీయంగా అవతరించిన తర్వాత ఆయన రాజకీయ ఎదుగుదలను, ఆయనకు లభిస్తున్న ఆధారణను అధికార పార్టీలోని కొందరు ఓర్వలేక ఇలాగే ముదిరిపోతే.. తమకు ఎక్కడ ముప్పు వస్తుందోనన్న అభద్రత భావంతో ఈటల రాజేందర్‌ను సమాజంలో అభాసుపాలు చేస్తూ, పేదల భూములు లాక్కున్నాడని..? వేలాది కోట్లకు ఎదిగిపోయాడని..? సిఎం సీటుకే ఎసరు పెట్టారని..? అనేక ఆరోపణలు చేసి, బయటకు సాగనంపిన తీరు.. ఈటల రాజేందర్, ఆయన కుటుంబం అనుభవించిన మానసిక క్షోభ.. అనునిత్యం ఆయన మాట్లాడుతున్న సభలు, సమావేశాలు, ప్రెస్‌మీట్లలో ప్రతికార వాంచ రాజకీయ పరంగా ప్రభలుతూనే ఉంది. రాజకీయంగా ఈటల రాజేందర్‌ను ఆభాసుపాలు చేసి, బయటకు వెళ్లగొట్టారన్నది అయన బాధ, ఒక్క మాట నన్ను అధికారం నుండి తప్పుకోమంటే సంతోషంగా వెళ్లిపోయేవాడిని అన్నదే ఈటల రాజేందర్‌కు నేటికి బాధ. 2021 అక్టోబర్ 30న జరిగిన ఉప ఎన్నికలో తనను ఓడించడానికి ఆరు వందల కోట్ల రూపాయలు ఖర్చుచేసి, ఆచారణకు ఆమోదయోగ్యం కానీ పథకాలు పెట్టి, రాష్ట్ర క్యాబినేట్‌ను, అధికార యంత్రాగాన్ని హుజురాబాద్‌లో మోహరింపజేసి, అయనను పెట్టిన కష్టాలు అంత ఇంత కాదు.. లంకలో రావణుసురుడు సీతమ్మ తల్లిని ఎన్ని ఇక్కట్లకు గురిచేసాడో.. ఆ తల్లి ఎంత రోదించిందో.. అంతకంటే మించిన బాధలను ప్రగతిభవన్ పుణ్యమా అని, తాను అనుభవిస్తున్నట్లు ఈటల రాజేందర్ భావోద్వేగంతో రాచరిక ప్రభుత్వంపై నిప్పులు చెరుగుతున్నారు. ఆ ప్రతికారంలో భాగంగానే సబ్బండ వర్గాల వెన్నుదన్నుతో ఇక్కడ నా ప్రజలతో నాకున్న మమకారంతో పోటి చేస్తున్నాను. ఈటల రాజేందర్ రెండో చోట్ల పోటి చేయడంపై ఇక్కడ హుజురాబాద్ నియోజకవర్గంలోను, అక్కడ గజ్వేల్ నియోజకవర్గంలోను రాజకీయ విశ్లేషకులు, రాజకీయవాదులు, రాజకీయ పార్టీల నేతలు ప్రజలు వీరివురి పోటీపై చర్చోపచర్చలు కొనసాగిస్తున్నాయి. వీరిద్దరు ఏనాడు ప్రత్యేక్షంగా మాటలు అనుకున్న వారు అంతకన్న కాదు. వీరి మధ్యన సృష్టించబడ్డ అగాథాలు ఇరువురి మధ్య ప్రతికారంగా మారిపోయాయి. ఈ ప్రతికార ప్రవాహంలో.. రేపు మునిగేదేవరో..? తేలేదేవరో..? రాష్ట్ర ప్రజానికం వేచి చూడాల్సిందే.

# బిఆర్ఎస్ చూపు సోమారపు వైపు ?

**- తాజాగా మరోసారి మాజీ ఎమ్మెల్యేకు ఆహ్వానం - రామగుండంలో బిగ్ డిబేట్**



**గోదావరిఖని, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం దృష్టి మరోసారి మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ వైపు పడింది. ఈ సారి ఎన్నికల ఫలితాలను వడపోతతో లెక్కించి ప్రతీ సీటు కూడా ప్రాముఖ్యతతో పరిగణలోకి తీసుకొని రామగుండం మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణను మరోసారి బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌కు ఆహ్వానించినట్లు ఇక్కడ ప్రచారం జరుగుతుంది. బిఆర్ఎస్ పార్టీ ఆహ్వానం మేరకు సోమారపు సత్యనారాయణ మంగళవారం హైదరాబాద్ వెళ్లి అధిష్టానం పెద్దలను కలిసి చర్చించినట్లు విశ్వసీయ సమాచారం. తాజాగా జరిగిన చర్చిలలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న సోమారపు సత్యనారాయణను పోటీ నుంచి విరమించుకొని బిఆర్ఎస్ పార్టీకి మద్ధతు ఇవ్వాలని అధిష్టానం ప్రతిపాదన చేసినట్లు తెలుస్తోంది. అయితే అధిష్టానం ప్రతిపాదనను సోమారపు సత్యనారాయణ అంగీకరించలేదని విశ్వసనీయ సమాచారం. తాను ఎమ్మెల్యే బరిలో ఉంటానని తప్పకుండా విజయం సాధిస్తానని నూటికి నూరు శాతం విశ్వాసంతో సత్యనారాయణ ఉన్నట్లు తెలుస్తుంది. అయితే బిఆర్ఎస్ పార్టీ అధిష్టానంతో చర్చించిన అంశాలను బట్టబయలు చేయడానికి ఆయన నిరాకరించాడు. ఈ దశలో పార్టీ అధిష్టానం ఆహ్వానం మేరకు అధిష్టానం పెద్దలనను కలిసేందుకు వెళ్లడం ఎంత లాభమో అదే స్థాయిలో నష్టం అని కూడా ఆయన భావిస్తున్నట్లు కనిపిస్తుంది. ఏది ఏమైనా సోమారపు సత్యనారాయణ ఈ విషయంలో ఆచితూచి అడుగులు వేస్తున ఆనరు. ఆయనకు రానున్న కాలంలో ఆయన అనుకున్న ప్రతిపాదనలు కలిసి వస్తాయనే ఆశలు ఇంకా కనపడుతున్నట్లు కూడా కనిపిస్తుంది.

**ఎవరీ సోమారపు సత్యనారాయణ ?**

రామగుండం నియోజక వర్గం అనగానే సోమారపు సత్యనారాయణ గుర్తుకు వస్తారు. సోమారపు సత్యనారాయణ రామగుండం నియోజక వర్గం పునర్విభజన తరువాత ప్రకటించిన రామగుండం నుంచి మొట్టమొదటి సారిగా ఆయన స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి 2009వ సంవత్సరంలో విజయం సాధించారు. ఆ తరువాత జరిగిన రాజకీయ పరిణామాలు, అప్పటి తెలంగాణ ఉద్యమం, ప్రజల మనోభావాలకు అనుగుణంగా ఆయన అప్పటి టిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆ తరువాత 2014లో జరిగిన ఎన్నికలలో టిఆర్ఎస్‌పార్టీ టికెట్‌తో టిఆర్ఎస్ అభ్యర్థిగా మరోసారి గెలుపొందారు. రెండు సార్లు వరుస విజయాలతో ఆయన మూడవ సారి టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి కొన్ని ప్రత్యేక పరిస్థితుల కారణంగా ఓటమి పాలయ్యారు. అయినప్పటికీ సమీప ప్రత్యర్థిగా నిలిచారు. ఆ తరువాత భాజాపాలో చేరినప్పటికీ తీర ఎన్నికల సమయంలో బిజెపికి రాజీనామా చేసి, ప్రస్తుతం స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు. అలాగే స్వతంత్ర అభ్యర్థిగా ప్రకటన చేయక ముందు ఆయన చివరి ప్రయత్నంగా బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలలో టికెట్ కోసం ప్రయత్నాలు చేసి తప్పనిసరిగా స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తానని ప్రకటించారు. ఎన్నికల ప్రచారం కూడా ప్రారంభించిన సందర్భంలో మరోసారి బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం ఆహ్వానించడం ఇక్కడ అత్యత ఆసక్తికరమైన చర్చగా రాజకీయ వర్గాలలో తయారైంది.

# అవినీతి పాలనను అంతమొందించండి


**- రామగుండం ఆడబిడ్డగా ఒక్క అవకాశం ఇవ్వండి**
**- బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి కందుల సంధ్యారాణి**



**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండంలో అవినీతి పాలనను అంతమొందించాలని బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి కందుల సంధ్యారాణి ప్రజలకు పిలుపునిచ్చారు. రామగుండం కార్పొరేషన్ 46వ డివిజన్‌లోని కాకతీయనగర్, ఎన్టీఆర్ నగర్, రమేష్ నగర్‌లలో ఆమె మంగళవారం పాయాత్ర నిర్వహిస్తూ ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకుంటూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రామగుండంలో నోట్ల కట్టల నాయకులకు, సామాన్య మహిళా నాయకురాలికి మధ్య పోరాటం జరుగుతుందని అన్నారు. ఈ ఎన్నికల్లో కోట్ల రూపాయలు ఖర్చు పెట్టైయినా సరే ఎలాగైనా ఎన్నికల్లో గెలవాలని కొంత మంది నాయకులు చూస్తున్నారని, వారికి ఈ ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. దేశంలో ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వం బలపరచాలని కోరారు. ఎన్నో పరిశ్రమలతోపాటు దేశ రక్షణలో కీలక భూమిక పోషిస్తున్న ప్రధాని మోడీ దేశ ప్రజల కోసం ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. రామగుండంను ఇప్పటికే అవినీతి మయంగా మార్చిన నాయకులను నిలదీసే సమయం వచ్చిందని, అలాంటి నాయకులకు ఓటుతో తగిన బుద్ధి చెప్పాలని, రామగుండం ఆడబిడ్డగా ఆదరించి తనకు ఒక్క అవకాశం కల్పించాలని కోరారు. ఈ పాదయాత్రలో బిజెపి నాయకులు గోగుల రవీందర్ రెడ్డి, మాతంగి రేణుక, షంషీర్, పాషా, రాజారాం, జెన్నన్న, బోడకుంట జనార్ధన్, సంజీవ్, రంజిత్, సత్యం, రవితేజ, బాలు, నవీన్, హాఫీజ్ తదితరులున్నారు.

# నేదునూర్ నిర్వాసితులను పట్టించుకోని రసమయి

**- మాజీ ఎమ్మెల్యే బిజెపి నాయకులు ఆరేపల్లిమోహన్**



**తిమ్మాపూర్,ప్రభాత వార్త** నేదునూర్ పవర్ ప్రాజెక్ట్ కోసం రైతుల నుండి సేకరించిన భూనిర్వవాసితులను పట్టించుకోవడం లేదని మానకొండూర్ నియోజకవర్గం బీజేపి అభ్యర్థి ఆరేపల్లి మోహన్ ఆరోపించారు. మంగళవారం రేణికుంట, గొల్లపల్లి ,లక్ష్మీదేవిపల్లి,నేదునూర్,వచ్చునూర్,రాంహన్మాన్ నగర్, జూగుండ్ల గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అంతకుముందు రేణికుంట, గొల్లపల్లిలోని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వచ్చునూర్ లో ఆరేపల్లి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో చాలా సమస్యలున్నాయని వాటిని పట్టించుకునే స్దితిలో ప్రజాత్రినిధులు లేరని విమర్శించారు.సమస్యలపై అడిగే స్దానిక సంస్దల ప్రజాత్రినిధులపై రసమయి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నరని ఎంతోమంది తనకు తెలుపుతున్నారని పేర్కొన్నారు.గొల్లపల్లినుండి జూగుండ్ల వరకు జరిగిన అబివృద్ది పనులను రసమయి చేయలేదని అన్నారు.ఎన్నో రకాల మౌలిక సదుపాయాలు లేని గ్రామాలుగా మిగిలిపోయాయని అన్నారు. పేద ప్రజల అభ్యున్నతి కోసం పనిచేసే పార్టీ బీజేపి అన్నారు. ప్రధాని నరేంద్రమోడీ సారద్యంలో దేశ వ్యాప్తంగా అమలవుతున్నసంక్షేమ పథకాల్లో వివక్ష లేదని అందుకు నిదర్శనం కరోనా కాలంలో ఇంటింటికిఅందించిన వాక్సినేషన్ కార్యక్రమేననిఅన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపి రాష్ట్ర నాయకులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి,మండల అధ్యక్షులు సుగుర్తి జగద్వీరా చారి,మాజీ జడ్పీటీసీ ఎడ్డ జోగిరెడ్డి,మాజీ ఎంపీటీసీతోడెంగా కొంరయ్య,మండల ఉపాధ్యక్షులు పబ్బ తిరుపతి, కిసాన్‌మోర్చా అధికార ప్రతినిధి వేల్పుల రవిందర్ యాదవ్,సీనియర్ నాయకులు చింతల శ్రీనివాస్,బిజేవైయం అధ్యక్షులు గడ్డం అరుణ్, మామిడి రాజు, మావురపు సంపత్,బూట్ల శ్రీనివాస్, చింతం శ్రీనివాస్,కొయ్యడ శ్రీనివాస్, బోనాల మోహన్ తదితరులు పాల్గోన్నారు.

# బిఆర్ఎస్‌లో చేరిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమాకాంత్ రావు

**సిరిసిల్ల బ్యూరో, అక్టోబర్ 24, ప్రభాతవార్త:** బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ప్రముఖ న్యాయవాది ఆవునూరి రమాకాంత్ రావు బిఆర్ఎస్‌లో చేరారు. మంగళవారం రాత్రి హైదరాబాద్‌లో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామరావు, ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావుల సమక్షంలో రమాకాంత్ రావు బిఆర్ఎస్‌లో చేరారు. సిరిసిల్లకు చెందిన రమాకాంత్ రావు బిజెపి పార్టీ పదవికి, పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామ చేస్తున్నట్లు ఉదయం ప్రకటించి సాయంత్రం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. బిజెపి సిరిసిల్ల టికెట్ రాణి రుద్రమకు కేటాయించడంతో అసంతృప్తితో రమాకాంత్ ఆ పార్టీకి రాజీనామ చేశారు. ఈ కార్యక్రమంలో టెక్స్‌టైల్ కార్పోరేషన్ చైర్మన్ గూడూరి ప్రవీణ్, బిఆర్ఎస్ జిల్లా అద్యక్షులు తోట ఆగయ్య, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చీటి నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.






# ఓట్ల కోసమే హిందూ ముసుగు



**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** ఓట్ల కోసం హిందూ ముసుగులు వేసుకున్న రాజకీయ నాయకులు బండి సంజయ్ రాజాసింగ్‌లు అని తమ రాజకీయస్వార్థం కోసం మతం పేరుతో రాజకీయాలు చేస్తున్నారే తప్ప వారికి అభివృద్ధిపై పట్టింపులేదని కరీంనగర్ టౌన్ బిఆర్ఎస్ అధ్యక్షులు చల్ల హరిశంకర్ అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ .. వీరి మాటలు నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరని రాబోయే ఎన్నికల్లో ఓటమి తప్పదన్నారు. కరీంనగర్ 37వ డివిజన్ మీసేవా కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయన బండి సంజయ్‌ను టార్గెట్ చేస్తూ విమర్శస్త్రాలను సంధించారు. సిఎం కెసిఆర్ మంత్రి కేటిఆర్‌లపై బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను ఖండించారు. ఓటమి ఎరుగని నాయకుడు తెలంగాణ కలను సాకారం చేసిన ఘనత సిఎం కెసిఆర్ దని అలాంటి నాయకుడిపై ఇష్టానుసారంగా మాట్లడడం మంచిదికాదన్నారు. మరోవైపు తెలంగాణ ప్రజల ఆకాంక్షల మేరకు స్వరాష్ట్ర సాధన కోసం మంచి ఉద్యోగాన్ని వదిలి ఉద్యమంలోకి వచ్చిన ఘనత కెటిఆర్ దన్నారు. ఉద్యమమే ఊపిరిగా కొనసాగుతున్న రోజుల్లో నువ్వు ఎక్కడున్నావు బండి సంజయ్ అంటూ నిలదీశారు. ఎమ్మెల్యేగా సిరిసిల్ల ప్రజల గుండెల్లో కొలువై ఉండి కల్లోలిత ప్రాంతమైన సిరిసిల్ల దిశాదశను మార్చిన ఘనత కెటిఆర్ దన్నారు. నీకు కెటిఆర్‌కు నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉందన్నారు. బండిసంజయ్ నోరు అదుపులో పెట్టుకోవాలని సూచించారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో 7అసెంబ్లీ నియోజకవర్గాలుంటే, 7 నియోజకవర్గాల్లో పోటి చేసేందుకు అభ్యర్థులు కరువై చివరకు ఇతర పార్టీల నుండి అరువుతెచ్చుకుంటున్న ఘనత బిజెపిదే అన్నారు. ఎంపిగా ఉన్న నిన్ను డిమోషన్ చేసి ఎమ్మెల్యేగా బరిలో దింపుతున్న పార్టీ బిజెపి అని ఎద్దేవా చేశారు. యువతను రెచ్చగొట్టి ఎంపిగా గెలిచిన నీవు ప్రధానిమోడీ హోంమంత్రి అమిత్‌షా దగ్గర నీకుటంబం కోసం భరోసా తీసుకున్న నీవు నిన్ను నమ్ముకున్న ప్రజలకు, యువతకు ఎలాంటి భరోసానిచ్చావో చెప్పాలన్నారు. రాబోయే ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులకు డిపాజిట్లు కూడా దక్కవన్న చల్ల మళ్లీ సింగిల్ డిపాజిట్ పరిమితమవుతుందన్నారు. నిన్ను నమ్ముకున్న కార్యకర్తలు, నాయకులు ఇప్పుడు మంత్రి గంగుల సమక్షంలో బిఆర్ఎస్‌లోకి వస్తున్నారన్నారు. మీపార్టీ 13మంది కార్పొరేటర్లు ఇప్పుడు నీతో ఉండేందుకు సిద్ధంగా లేరన్నారు. ఇప్పటి వరకు ఓటిమి అంటూ ఎరుగని నేత గంగుల కమాలాకర్‌పై పోటి చేస్తే ఓటమి తప్పదనే బండి సంజయ్ ఇతర నియోజకవర్గాలకు వలస పోయేందుకు ప్రయత్నించాడని ఎద్దేవా చేశారు. ఎక్కడికి పోయినా ఓటమి తప్పదని భావించిన ఆ పార్టీ అధిష్టానం కరీంనగర్ నుండే బరిలో దింపిందని మరోసారి మంత్రి గంగులపై ఓటమి పాలవడం ఖాయమని వరుసగా 4వ సారి గంగుల అసెంబ్లీలో అడుగుపెట్టడం ఖాయమన్నారు. ఓవైపు తిరుమల తిరుపతి దేవస్థానం, మరోవైపు ఇస్కాన్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణుడి దేవస్థాన నిర్మాణం ఏటా శ్రీహరి బ్రహ్మోత్సవాలు జరుపుతున్న అసలైన హిందువు గంగుల కమలాకర్ అని అన్నారు. అభివృద్ధి, ఆహ్లాదం, ఆధ్యాత్మికం కలిగలిపిన గొప్ప నగర నిర్మాత గంగుల కమలాకర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చల్లహరిశంకర్, గడ్డం ప్రశాంత్ రెడ్డి, షౌకత్ ఆలీ, గంగాధర చందు, నవాజ్, శ్రీనివాస్ రెడ్డి, రవి, వొడ్నాల రాజు తదితరులు పాల్గొన్నారు.

# టిక్కెట్ ప్రకటనతో బిజెపిలో చిచ్చు

- పార్టీకి రాజీనామా చేసిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమాకాంత్
- బరిలోకి దిగుతానంటూ లగిశెట్టి శ్రీనివాస్ హెచ్చరిక
- నియోజకవర్గంలో శ్రేణుల్లో అయోమయం - ఊహించని విదంగా బరిలో రాణి రుద్రమ
- పార్టీని వీడనున్న మరికొంత మంది నాయకులు





**సిరిసిల్ల బ్యూరో, అక్టోబర్ 24, ప్రభాతవార్త :** బిజెపి తొలి జాబితా విడుదల తరువాత సిరిసిల్ల నియోజకవర్గంలో చిచ్చు రాజుకుంది. బిజెపి సిరిసిల్ల నియోజకవర్గ అభ్యర్థిగా రాణి రుద్రమను ప్రకటించిన అనంతరం ఒక్కసారిగా అసమ్మతి భయటపడింది. స్థానికేతురాలైన రాణి రుద్రమకు టికెట్ కేటాయించడంతో ఆ పార్టీలో ఇప్పటి వరకు టికెట్ తమకే దక్కుతుందన్న ధీమాతో ఉన్న నాయకులు పార్టీని వీడుతున్నారు. బిజెపికి చెందిన నియోజకవర్గానికి చెందినకీలక నేతలు పార్టీని వీడుతున్నారు. తొలి జాబితాలో స్థానికంగా టికెట్లు ఆశించిన నాయకుల పేర్లు లేకపోవడంతో గందరగోళంగా మారింది. టికెట్ దక్కని నేతలు ఆవేదనతో పార్టీకి రాజీనామాలు చేస్తున్నారు. పద్మశాలీ సామాజిక వర్గానికి చెందిన నేత బిజెపి రాష్ట్ర ఉపాద్యక్షుడు లగిశెట్టి శ్రీనివాస్ టికెట్ తనకే వస్తుందన్న నమ్మకంతో ఉన్నారు. సిరిసిల్ల పట్టణంలో అత్యధిక శాతం పద్మశాలీల ఓట్లు ఉండడంతో తనకే టికెట్ దక్కుతుందన్న ధీమాతో ఆయన సిద్ధం పోటీకి సిద్ధం అయ్యారు. పార్టీ ప్రకటించిన జాబితాలో సిరిసిల్ల నియోజకవర్గానికి చెందిన నేతలకు కాకుండ రాణి రుద్రమకు టికెట్ ఇవ్వడంతో పార్టీ నాయకులు, కార్యకర్తలు అయోమయంలో ఉన్నారు. పార్టీ నిర్ణయంతో పార్టీకి సంబందించిన నాయకులు పార్టీని వీడుతున్నారు. సిరిసిల్ల టికెట్ ఆశించిన ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ప్రముఖ న్యాయవాది ఆవునూరి రమాకాంత్ రావు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుని పదవికి, పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు మంగళవారం ప్రకటించారు. స్థానిక బిజెపి నాయకులతో పార్టీ అధిష్టానం మాట్లాడి టికెట్ కేటాయిస్తే బాగుండేదని అలా కాకుండ ఏకపక్షంగా టికెట్‌ను ప్రకటించడంపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ నుంచి కొద్ది మాసాల క్రితం బిజెపిలో చేరిన లగిశెట్టి శ్రీనివాస్ కూడ టికెట్ తనకే ఇస్తారని నమ్మకంతో నియోజకవర్గంలో పర్యటిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేశారు. తొలి జాబితాలో రాణి రుద్రమ అభ్యర్థిత్వం పార్టీ ఖరారు చేయడంతో శ్రీనివాస్‌తో పాటు అనుచరులు గందరగోళానికి గురయ్యారు.. ఇప్పటికైనా పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ అభ్యర్థిపై పునరాలోచించాలని కోరుతున్నారు. లేని పక్షంలో తాను సిరిసిల్ల బరిలో నిలుస్తానని హెచ్చరిస్తున్నారు. త్వరలో తన అనుచరులతో కలిసి భవిష్యత్తు నిర్ణయం తీసుకుంటానని శ్రీనివాస్ తెలిపారు. సిరిసిల్ల నియోజకవర్గం అభ్యర్థిని ప్రకటించిన తరువాత బిజెపిలో అసమ్మతి జ్వాలలు అధికమయ్యాయి. పద్మశాలీలు అధికంగా ఉన్నప్పటికి పద్మశాలీలకు టికెట్ ఏ పార్టీ కూడ కేటాయించకపోవడంపై పద్మశాలీలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. పద్మశాలీలకే టికెట్ సిరిసిల్ల టికెట్ ఇస్తే గెలిపించుకుంటామని తెలిపారు. డిమాండ్ చేశారు. బిజెపికి చెందిన మరికొంత మంది ముఖ్య నాయకులు త్వరలో పార్టీని వీడనున్నట్లు తెలుస్తోంది.



# ఘనంగా దసరా వేడుకలు

**గంభీరావుపేట, ప్రభాతవార్త:** విజయదశమి పర్వదిన వేడుకలు సోమవారం గంభీరావుపేట మండలంలో ఘనంగా జరిగాయి. మండలంలోని పలు గ్రామాలలో దసరా వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. దసరా పర్వదినం పురస్కరించుకుని మండల కేంద్రంలోని సీతారాంబజారులో దసరా సేవాలో భాగంగా శ్రీ సీతారామచంద్రస్వామిని ఊరేగించి గ్రామ పురోహితులు రాచర్ల పార్ధసారధిశర్మ షమీ పూజ నిర్వహించారు. పెద్ద ఎత్తున ప్రజలు షమీ పూజలో పాల్గొని జంబీని ఒక్కరికి నొక్కరు ఇచ్చుకుని దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం దుర్గామాత సమక్షంలో రావణాసురున్ని దహన కార్యక్రమం నిర్వహించారు. అధిక సంఖ్యలో ప్రజలు దుర్గామాతను దర్శించుకుని రావణాసురుని దహనాన్ని తిలకించారు. మండలంలోని పలు గ్రామాలలో దసరా సంబరాలు, రావణాసురుని దహనం ఘనంగా జరుపుకున్నారు.



## గిద్దె పెరుమాళ్ళ స్వామి ఆలయంలో
# పూజలు నిర్వహించిన కోమటిరెడ్డి



**కరీంనగర్‌టౌన్, ప్రభాతవార్త:** విజయదశమి పర్వదినం సందర్భంగా నగరంలోని గిద్దె పెరుమాళ్ళ స్వామి ఆలయంలో నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ .. విజయదశమి సందర్భంగా ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని, అన్ని రంగాలలో విజయం చేకూరాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన దేవుణ్ణి ప్రార్థించామని అన్నారు. ఈ కార్యక్రమంలో చర్ల పద్మ, గడ్డం విలాస్‌రెడ్డి, ఇన్నారెడ్డి, గుండాటి శ్రీనివాస్, పోరండ్ల రమేష్, ముక్క భాస్కర్, కర్ర పోచయ్య, జేడీ రమేష్, బొబ్బిలి విక్టర్, కీర్తి కుమార్, జిలకర రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# అర్ధనారీశ్వరి అలంకరణలో అమ్మవారు

- అర్ధనారీశ్వరి అలంకరణలో దుర్గాభవాని అమ్మవారు

**కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త :** కరీంనగర్ మండలం నుగునూరులోని శ్రీదుర్గాభవానీ ఆలయంలో జరుగుతున్న శరన్నవరాత్రోత్సవాలలో భాగంగా మంగళవారం అమ్మవారు అర్ధనారీశ్వరి అలంకరణలో నంది, సింహావాహనంలపై భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ధర్మాధికారి పురాణం మహేశ్వరశర్మ ఆధ్వర్యంలో ఆలయ ప్రధానార్చకులు పవనకృష్ణశర్మ, అమ్మవారికి ప్రత్యేక హారతులిచ్చి పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో ఆలయ ఫౌండర్ చైర్మన్ వంగల లక్ష్మణ్, ఆలయ కమిటీ బాధ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# వైభవంగా దుర్గామాత శోభయాత్ర



**గంభీరావుపేట, ప్రభాతవార్త:** శరన్నవరాత్రోత్సవాలలో భాగంగా దుర్గామాత శోభయాత్ర మంగళవారం గంభీరావుపేట మండల కేంద్రంలో వైభవంగా కొనసాగింది. శరన్నవరాత్రోత్సవాల తొమ్మిది రోజుల పూజల అనంతరం పెద్ద ఎత్తున భక్తులు భక్తిశ్రద్ధలతో దుర్గామాత ఊరేగింపులో పాల్గొని స్థానిక నామజ్ చెరువులో నిమజ్జనం చేశారు. దారిపొడువున భక్తులు శోభయాత్రలో పాల్గొని అమ్మవారి నిమజ్జనంలో పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని పలు గ్రామాలలో నెలకొల్పిన దుర్గామాత అమ్మవారి శోభయాత్రలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని ఆయా గ్రామాలలోని చెరువులలో నిమజ్జనం చేశారు.

# కెకెను కలిసిన రాష్ట్ర గీతా సంఘం అధ్యక్షులు

**గంభీరావుపేట, ప్రభాతవార్త:** గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర గీతా పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు కామారెడ్డి హన్మండ్లగౌడ్ మంగళవారం సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కెకె మహేందర్‌రెడ్డిని కలిశారు. కెకె స్వగృహం నామాపూర్‌కు వెళ్లి దసరా శుభాకాంక్షలు తెలిపారు. కెకె గెలుపుకు కాంగ్రెస్ పార్టీ పక్షాన తన వంతు శాయశక్తుల కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు. ఆయన వెంట గీతా పారిశ్రామిక సంఘం నాయకులు గోపగారి లక్ష్మినారాయణగౌడ్, మండల పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి యేల్లే బాలకృష్ణలు పాల్గొన్నారు.



# 50 వేల మెజార్టీతో గెలిపించాలి : ఎంపి ఉత్తమ్

**హుజూర్‌నగర్‌రూరల్ అక్టోబర్ 24 ప్రభాతవార్త :** హుజూర్‌నగర్ అసెంబ్లీ ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజల ఆశీస్సులు, ఓట్లు వేసి 50వేల మెజార్టీతో గెలిపించాలని నల్లగొండ ఎంపి నలమాద ఉత్తమ్‌కు మార్‌రెడ్డి అన్నారు. మంగళవారం వేపలసింగారంలో బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు, ఎంపిటిసి ముడెం గోపిరెడ్డితోపాటు పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం జరిగిన సభలో మాట్లాడుతూ రాష్ట్రంలో, నియోజకవర్గంలో అవినీతి పాలనకు ప్రజలు చరమగీతం పాడనున్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో 50వేల మెజార్టీ రాకుంటే రాజకీయాల నుండి తప్పుకుంటానన్నారు. పాత, కొత్త నాయకులు కాంగ్రెస్ పార్టీలో కలిసి కట్టుగా పనిచేసి నన్ను గెలిపించాలన్నారు. పార్టీ అధికారంలోకి రాగానే 100 గజాల ఇండ్ల స్థలం పేదలకు ఇచ్చి ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేస్తానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మేనిఫెస్టోలో పేర్కొన్న పథకాలన్నీ మొదటి విడతలోనే అమల్లోకి తెస్తామన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి మంత్రిగా ఉన్న సమయంలో రోడ్లు, ప్రభుత్వ కార్యాలయాలు, కమ్యూనిటీ హాళ్లు, సబ్ స్టేషన్లు నిర్మాణం చేసినట్లు తెలిపారు. 5 రాష్ట్రాల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలవడంతోపాటు వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఇండియా కూటమి విజయం సాధించి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారన్నారు. ఎమ్మెల్యే సైదిరెడ్డి అవినీతిని సహించలేక ఆ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో వచ్చిన



వారందరికీ సాదరంగా ఆహ్వానం పలుకుతూ కాంగ్రెస్ పార్టీలో రాబోయే ప్రభుత్వంలో వారికి సముచిత పదవులను ఇస్తామన్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారిలో ఉపసర్పంచ్ కర్నె సావిత్రి వీరారెడ్డి, పలువురు వార్డు సభ్యులు, గ్రామశాఖ నాయకులు 200 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు చక్కెర వీరారెడ్డి, నాయకులు ఎరగాని నాగన్నగౌడ్, అల్లం ప్రభాకర్‌రెడ్డి, నిజాముద్దీన్, అరుణ్‌కుమార్, మంజునాయక్, దొంగరి వెంకటేశ్వర్లు, దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, కుందూరు శ్రీనివాసరెడ్డి, ఈడ్పుగంటి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ప్రచార రథాలు ప్రారంభం

### – ప్రారంభించిన ఎమ్మెల్యే సైదిరెడ్డి

**హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 24 ప్రభాతవార్త :** హుజూర్‌నగర్ అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపు కోరుతూ సిద్ధంచేసిన పార్టీ ప్రచార రథాలను హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ప్రారంభించారు. విజయదశమి సందర్భంగా పట్టణంలోని కనకదుర్గ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నియోజవర్గంలో ప్రచారం కొరకు సిద్ధం చేసిన పార్టీ ప్రచార రథాలకు పూజా కార్యక్రమం చేసి ప్రారంభించి మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన తన గెలుపు కోసం ప్రచార రథాలను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ ప్రచార రథాలు తెలంగాణ అభివృద్ధి కోసం సిఎం కెసిఆర్ చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను వివరించి పార్టీ గెలుపు కోసం పని చేస్తాయన్నారు. అమ్మవారి దీవెనలతో ప్రచారం మొదలు పెడుతున న్నట్లు తెలిపారు. పండుగ వేళ అందరు సుఖ సంతోషాలతో మంచిగా ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు



తెలిపారు. విజయదశమి అంటే విజయానికి చిహ్నామని అందుకే పండుగ రోజు ప్రచార రథాలను ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఈ కార క్రమంలో బిఆర్ఎస్ నాయకులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, కడియం వెంకటరెడ్డి, బెల్లంకొండ అమర్‌గౌడ్, ఉపేందర్, ఇమ్రాన్, రామిశెట్టి రాము, సోమగాని ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# పని చేసేవారిని ఎన్నుకుందాం-భావితరాలకు భవిష్యత్తునిద్దాం

చండూరురూరల్,24అక్టోబర్,ప్రభాతవార్త:

మూడు ప్రధాన రాజకీయ పార్టీల హామీలలో గ్యాస్ సిలిండర్అనేది ప్రధాన అంశంగా కనిపిస్తోంది.అసలు గ్యాస్ సిలిండర్‌తోనే మన బతుకులు ముడిపడి ఉన్నాయా...అనేక ప్రధాన సమస్యలు వదిలేసి సిలిండర్లు,ఫించన్లు అని ఇంకెన్నాళ్లు ప్రజలతో రాజకీయాలు చేస్తున్న నాయకుల ఆటలు కట్టి పని చేసేవారిని,సమస్యలు పరిష్కరించేవారిని ఎన్నుకుద్దాం.వాళ్లు ఖరీదైన కార్లలో తిరుగుతూ మనకు మాత్రం చిన్న చితకా తాయిలాలు పడేస్తూ ఓటర్లను మభ్యపెడుతూ అధికారంలోకి వచ్చి యద్దేచ్ఛగా పన్నులు,కరెంటు బిల్లులు, ఆర్టీసి, నిత్యావసర వస్తువుల ధరలు పెంచుతూ ఉన్నా అడిగేవారు లేరు.మనం కట్టే పన్నులు మనకు సక్రమంగా ఉపయోగపడేలా చేసేవారిని ఎన్నుకుందాం. హరితాహారం పేరుతో కోట్ల రూపాయలు ఖర్చు చేసి ఒక్క చెట్టు పెంచకున్నా, మద్యం టెండర్లు పెంచినా, అనేక ప్రభుత్వ నిధులు వృధా అవుతున్నా అడిగేవారు లేరు కాని,రోడ్లపక్కన పండ్లు కూరగాయలు అమ్ముకునే సామాన్యప్రజలకు మాత్రం ఫైన్లు వేసి కట్టమంటారు. ఓటర్లు ఆలోచించి పని చేసేవారిని ఎన్నుకుందాం-భావితరాలకు భవిష్యత్తునిద్దాం.

# జాతీయస్థాయి నెట్‌బాల్

### పోటీలకు ఎంపిక

నాగార్జునసాగర్, అక్టోబర్ 24, ప్రభాతవార్త:

ఈనెల 26 నుండి నవంబర్ 9 వరకు గోవాలో జరుగు 37వ జాతీయస్థాయి నెట్‌బాల్ పోటీలకు నాగార్జునసాగర్ పట్టణానికి చెందిన రమావత్ ధనుష్ నాయక్ ఎంపిక అయినట్టు నెట్‌బాల్ కోచ్ నల్లగొండ జిల్లా నెట్‌బాల్ కమిటీ జనరల్ సెక్రటరీ కిరణ్ కుమార్ తెలిపారు. ఈ ఎంపిక పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.




# ఘనంగా దుర్గామాత శోభయాత్రలు

బీబీనగర్, అక్టోబర్ 24 ప్రభాతవార్త



శ్రీశ్రీశ్రీ దుర్గామాత శరన్నవరాత్రుల అనంతరం మంగళవారం అమ్మవారి శోభాయాత్రలు మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు కొండమడుగు, రాయరావుపేట, నెమరుగొమ్ముల, గూడూరు, మక్త అనంతారం, వెంకిర్యాల, రాఘవాపురం, అన్నంపట్ల తదితర గ్రామాల్లో నవరాంత్రులు భక్తుల సేలందుకుని మంగళవారం నిమజ్జన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేడుకల్లో ఉత్సవ కమిటీల ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు తదితరులున్నారు.



# శ్రీనివాస్ మృతికి సంతాపం తెలిపిన గ్రూప్ సభ్యులు

చండూరు,24అక్టోబర్,ప్రభాతవార్త:



చండూరు మున్సిపాలిటీలో గల వాకింగ్ గ్రూప్ సభ్యుడు గన్నవరం శ్రీనివాస్ గుండెపోటుతో మృతిచెందారు.అతని పార్థీవదేహానికి వాకింగ్ గ్రూప్ సభ్యులు సంతాపం తెలిపారు.మంగళవారం శ్రీనివాస్ మృతదేహానికి గ్రూప్ అధ్యక్షులు ,ఆర్ఎంపిల సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు డాక్టర్ నాగిళ్ల నరసింహా రావు పూలమాలవేసి నివాళులర్పించి ,సంతాపం వ్యక్తం చేశారు. ఆయన వెంట ఒకటవవార్డు కౌన్సిలర్ కోడి వెంకన్న,పందుల సత్యం, మాధగోని ప్రతాప్, పున్న రాజు, బోయపల్లి హనుమంతు, నాగరాజు, హైమత్, గురజాల ధనయ్య, తదితరులు ఉన్నారు.

# ఘనంగా విజయదశమి వేడుకలు

చండూరు,24అక్టోబర్,ప్రభాతవార్త:



చండూరు పట్టణంలో సోమవారం ఘనంగా విజయదశమి వేడుకలను ప్రజలు ఆనందంగా జరుపుకున్నారు. చండూరు మున్సిపల్ చైర్మన్ తోకల చంద్రకళ వెంకన్న విజయదశమి పండుగ సందర్భంగా జమ్మి చెట్టుకు పూజలు నిర్వహించారు. పట్టణ ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురా రోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్‌లు కోడి వెంకన్న, కొండ్రెడ్డి యాదయ్య, పురోహితులు చెరువెల్లి ప్రవీణ్‌శర్మ, చెరువెల్లి హరికిషన్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# మండలి చైర్మన్ గుత్తాకు దసరా శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యేలు

చిట్యాలరూరల్, అక్టోబర్ 24, ప్రభాతవార్త



దసరా పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డిని తన స్వగ్రామమైన చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామం లోని నివాసంలో నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రనాయక్ మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి జమ్మి ఆకును ఇచ్చుపుచ్చుకొని ఆత్మీయ ఆలింగనం చేసుకొని దసరా శుభా కాంక్షలు,. తెలియజేశారు. వారి వెంట పెద్దకాపర్తి సర్పంచ్ మర్రి జలెంధర్ రెడ్డి, చిట్యాల పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్య తదితరులు ఉన్నారు.

# కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై సిబిఐ విచారణ జరిపించాలి

**- రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్**



**వేములవాడ, ప్రభాతవార్త.**

కాళేశ్వరం ప్రాజెక్ట్, మేడిగడ్డ ఆయకట్టు అనతి కాలంలోనే కుంగడంతో బిఆర్ఎస్ అవినీతి బయట పడిందని, అందుకు నిదర్శనం మేడిగడ్డ వంతెన కుంగిపోవడమేనని, ఈ ఘటనపై సిబిఐ విచారణ జరపాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేములవాడ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆది శ్రీనివాస్ డిమాండ్ చచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం కెసిఆర్ లక్షల కోట్ల అప్పులు చేసి, కాళేశ్వరం మేడిగడ్డ ప్రాజెక్ట్ కడుతుంతే కాంగ్రెస్ పార్టీ కాళేశ్వరం ప్రాజెక్టలో అవినీతి జరుగుతుందని, నాణ్యత లేకుండా ప్రాజెక్ట్ నిర్మిస్తున్నారని కేంద్ర జలవనరుల శాఖకు ఎన్ని సార్లు నివేదించిన కేంద్ర ప్రభుత్వం పటించుకోలేదని అన్నారు. ఈ రాష్ట్రంలో, ఈ దేశంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నో ప్రాజెక్టలు కట్టిందని, నాగార్జున సాగర్, శ్రీశైలం, ప్రాజెక్ట్, లోయర్ మానేరు డ్యాం ఎన్నో ఏళ్ల క్రితం కడితే ఇంత వరకు చెక్కు చెదరలేదని అన్నారు. జవహార్ లాల్ నెహ్రూ ప్రధానిగా ఉన్నప్పుడు శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ ప్రారంభిస్తే ఇందిరా గాంధీ ప్రధాని అయిన తరువాత ఆ ప్రాజెక్టతోపాటు ఎస్ఆర్ఎస్‌పి కాలువలు పూర్తి చేసి రైతులకు సాగు నీరు అందించడం జరిగిందని, అలా ంటి ప్రాజెక్టలకు ఇంత వరకు ఏ లోపం లేకుండా ఉన్నాయని అన్నారు. ఇటీవల రాహుల్ గాంధీ కాళేశ్వరం ప్రాజెక్టలో నాణ్యత లోపంతో అవినీతి జరిగిందంటే కెటిఆర్ ఆ మాటలను వక్రీకరించి ప్రాజెక్ట్ చూస్తే తెలుస్తుంది అన్నాడని, ప్రస్తుతం నాణ్యత లేని పనులతో మేడి గడ్డ ప్రాజెక్ట్ వంతెన కుంగిందని, దీనికి కెటిఆర్ ఏం సమాధానం చెప్తారని ప్రశ్నించారు. లక్షల కోట్లు అప్పులు తెచ్చి ఇంత అవినీతి జరిగి నాణ్యత లేకుండా పనులు చేసి, ప్రజలకు భారం మోపిన సిఎం కెసిఆర్‌తోపాటు కెటిఆర్, హరీష్ రావులు మేడిగడ్డ విషయంలో వెంటనే రైతులకు క్షమాపణ చెప్పాలని అన్నారు.

# వైభవంగా దుర్గామాత శోభాయాత్ర

**- ఆకట్టుకున్న మహిళల కోలాటాలు**



**చందుర్తి, ప్రభాతవార్త.**

దేవీ నవరాత్రుత్స వాల్లో భాగంగా ప్రత్యేక పూజలు అందుకున్న దుర్గమాత శోభ యాత్రను మంగళవారం రాత్రి వైభవంగా, ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళల కోలాటాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక పూజలు అందుకున్న దుర్గామాతను డప్పుచప్పుళ్ల, డిజె సౌండ్, మహిళల కోలాటాల మధ్య శోభయాత్ర నిర్వహించి రాత్రి దుర్గామాతలను చెరువుల్లో నిమజ్జనం చేశారు. బండపల్లి గ్రామంలో యువ సేన యూత్, యువ చైనత్య యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి, ఘనంగా నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా దుర్గామాత చీరలకు వేలం పాటలు నిర్వహించారు. అలాగే చందుర్తి, తిమ్మాపూర్, మర్రిగడ్డ, లింగంపేట, మల్యాల, నర్సింగాపూర్ తదితర గ్రామాల్లో కూడా దుర్గమాత నిమజ్జన కార్యక్రమాన్ని మంగళవారం రాత్రి ఘనంగా నిర్వహించారు.

# వ్యాపారులకు దసరా శుభాకాంక్షలు తెలిపిన రాజ్‌ఠాకూర్



**గోదావరిఖని, ప్రభాతవార్త.**

లక్ష్మినగర్, కల్యాణ్ నగర్ ఏరియాలలో మంగళవారం సాయంత్రం వ్యాపారులను కాంగ్రెస్ రామగుండం అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. దుర్గామాత ఆశీర్వాదంతో రామగుండం నియోజక వర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని, వ్యాపారస్తుల వ్యాపారాలు మంచిగా జరిగి, వారి కుటుంబ సభ్యులు సంతోషంగా ఉండాలని దుర్గామాతను వేడుకున్నారు. తనకు ఈ సారి రామగుండం నుంచి ఒక్క అవకాశం కల్పించాలని ఈ సందర్భంగా వారిని కోరారు. ఈ సందర్భంగా పలువురు వ్యాపారస్తులు ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలున్నారు.

## జమ్మి పూజలలో పాల్గొన్న రాజ్‌ఠాకూర్



**గోదావరిఖని, ప్రభాతవార్త.**

విజయదశమి సందర్భంగా సోమవారం 11వ డివిజన్ భగత్ సిగ్ నగర్‌లో ఏర్పాటు చేసిన జమ్మి పూజల్లో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, అందరికీ దసరా శుభాకాంక్షలు తెలిపారు. కార్పొరేటర్ పెద్దెల్లి తేజశ్వి ప్రకాష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గుడి కందుల రవి, కందనూరి రామస్వామి, బొమ్మ ప్రభాకర్ గౌడ్, తాత రాజేశం, గుండబోయిన సదానందం, దాసరి కొమురవ్వ, మద్దెల మల్లేష్, ముత్తునూరి కనకమ్మ తదితరులున్నారు.

## నేడు బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం

**ముత్తారం, ప్రభాతవార్త.**

నేడు ముత్తారం మండల కేంద్రంలోని వెంకట లక్ష్మిగార్డెన్స్‌లో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరుగుతుందని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పోతిపెద్ది కిషన్ రెడ్డి తెలిపారు. కార్యక్రమానికి బిఆర్ఎస్ మంథని అభ్యర్థి పుట్ట మధూకర్ హాజరవుతారని తెలిపారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, ఎంపిపి, జడ్పిటిసి, వైస్ ఎంపిపిలు, సింగల్ విండో చైర్మన్లు, రైతు బంధు సమితి అధ్యక్షులు, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు, సింగల్ విండో డైరెక్టర్లు, మార్కెట్ కమిటీ డైరెక్లర్లు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# పెద్దపల్లి వార్త

## మీరు చేసిన మేలు ప్రతీ ఒక్కరికి తెలియజేసి మీ గెలుపునకు కృషి చేస్తాం

**- నల్ల మనోహర్ రెడ్డితోనే మా ప్రయాణం**

**- గౌరెడ్డిపేట ఎస్సీ కాలనీ ప్రజలు**



**పెద్దపల్లి, ప్రభాతవార్త.**

పెద్దపల్లి నియోజక వర్గంలోని గౌరెడ్డిపేట గ్రామానికి చెందిన ఎస్సీ కాలనీ ప్రజలు స్వచ్ఛందంగా పెద్దపల్లి యువ నాయకులు, నల్ల ఫౌండేషన్ వ్యవస్థాపకులు నల్ల మనోహర్ రెడ్డితోనే తమ ప్రయాణమని గౌరెడ్డిపేట ఎస్సీ కాలనీ ప్రజలు, గ్రామస్తులు గ్రామానికి ఆహ్వానించారు. ఈ ఎన్నికల్లో మీరు బరిలో ఉండాలని, మీరు ఏ పార్టీ నుంచి పోటీ చేసిన మేము మీతో నడుస్తామని, మా గ్రామం నుంచి మీకు పూర్తి మద్ధతు తెలిపేందుకు కాలనీ ప్రజలతోపాటు గ్రామ ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారని, మీరు చేసిన సేవ ప్రతీ ఒక్కరికి తెలియజేసి మీ గెలుపునకు కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు అన్నారు.

## వింటర్ స్వెటర్స్ దుకాణాలను ప్రారంభించిన ఎమ్మెల్యే



**గోదావరిఖని, ప్రభాతవార్త.**

సోమవారం గోదావరిఖని ప్రధాన చౌరస్తా సమీపంలో ఏర్పాటు చేసిన వింటర్ స్వెటర్స దుకాణాలను ఎమ్మెల్యే మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇతర ప్రాంతాల నుంచి ఇక్కడికి వచ్చి వ్యాపారాలు చేసుకునే వారికి ఈ ప్రాంత ప్రజలందరూ అండగా ఉంటామని అన్నారు. నాణ్యమైన స్వెటర్లు సరైన ధరలకు ఇక్కడ అమ్మకాలు జరుగుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు తానిపర్తి గోపాల్ రావు, మాదాసు రామ్మూర్తి, దొమ్మేటి వాసు, దయానంద్ గాంధీ తదితరులున్నారు.

## జమ్మి పూజలు

**గోదావరిఖని, ప్రభాతవార్త.**

రామగుండం కార్పొరేషన్ 3వ డివిజన్ మేడిపల్లి గ్రామంలో జమ్మి పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో ఆ డివిజన్ కార్పొరేటర్ కుమ్మరి శ్రీనివాస్ శారద దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం జమ్మి ఆకును పంచుకుంటూ విజయ దశమి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# నాణ్యతా లోపంతోనే మేడిగడ్డ కృంగి పోయింది

**కమీషన్లకు కక్కుర్తితో నాసి రకం మేటీరియల్ వాడిన కాంట్రాక్టర్లు**

**- పీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతకుంట విజయరమణారావు**



**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :**
కాళేశ్వరం ప్రాజెక్టు,మేడిగడ్డ ఆయకట్ట ఆనతి కాలంలోనే కుంగడంతో బిఆర్ఎస్ అవినీతి బయటపడిందని టీపీసీసీ ఉపాధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే,పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చింతకుంట విజయరమణారావు అన్నారు. ఆయన మంగళవారం కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రములోని గౌడ కాలనీలో దుర్గమ్మ తల్లిని దర్శించుకొని అనంతరం విలేకరుల సమావేశంలో విజయరమణారావు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ లక్షల కోట్ల అప్పులు చేసి కాళేశ్వరం మేడిగడ్డ ప్రాజెక్టు కడుతుంటే కాంగ్రెస్ పార్టీ కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరుగుతుందని నాణ్యత లేకుండా ప్రాజెక్టు నిర్మిస్తున్నారని కేంద్ర జలవనరుల శాఖకు ఎన్నిసార్లు నివేదించిన కేంద్ర ప్రభుత్వం పట్టించుకోలేదు అన్నారు. ఈ రాష్ట్రంలో,ఈ దేశంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నో ప్రాజెక్టులు కట్టిందని నాగార్జున సాగర్,శ్రీశైలం, ప్రాజెక్టు,లోయర్ మానేరు డ్యాం ఎన్నో ఏళ్ల క్రితం కడితే ఇంతవరకు చెక్కుచెదరలేదు అన్నారు. జవహర్‌లాల్ నెహ్రూ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ప్రారంభిస్తే ఇందిరాగాంధీ ప్రధాని అయిన తర్వాత ఆ ప్రాజెక్టుతో పాటు ఎస్సారెస్పీ కాలువలు పూర్తిచేసి రైతులకు సాగునీరు అందంఇచడం జరిగిందని అలాంటి ప్రాజెక్టు కూడా ఇంతవరకు ఏ లోపం లేకుండా ఉందన్నారు. ఇటీవల రాహుల్‌గాంధీ పెద్దపల్లి,మంథని సభలో కాళేశ్వరం ప్రాజెక్టులో నాణ్యత లోపంతో అవినీతి జరిగింది అంటే కేటీఆర్ ఆ మాటలను వక్రీకరించి ప్రాజెక్టు చూస్తూ తెలుస్తుంది అన్నాడని,ప్రస్తుతం నాణ్యత లేని పనులతో మేడిగడ్డ ప్రాజెక్టు వంతెన కుంగిందని దీనికి కేఈఆర్ ఏం సమాధానం చేప్తారని ఆయన ప్రశ్నించారు. లక్షల కోట్లు అప్పులు తెచ్చి ఇంత అవినీతి జరిగి నాణ్యత లేకుండా పనులు చేసి ప్రజలకు భారము మోపిన సీఎం కేసీఆర్‌తో పాటు కేటీఆర్,హరీష్‌రావులు మేడిగడ్డ విషయంలో వెంటనే రైతులకు క్షమాపణ చెప్పాలి అని అన్నారు. మేడిగడ్డ ప్రాజెక్టు కాకుండా ఈ నియోజకవర్గంలో మానేరు, హుస్సేన్ మియా వాగులో వేసవి కాలంలో కట్టిన చెక్ డ్యాములు వానకాలములోనే కుప్పకూలిపోయాయని దీంతో బిఆర్ఎస్ ప్రభుత్వం మరియు స్థానిక ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి ప్రజల సొమ్ముతో ఎంత అవినీతి పాల్పడుతున్నారో రైతులు గమనించాలి అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నీరు పెద్దపల్లి నియోజకవర్గ రైతులకు ఒక్క చుక్క కూడా అందలేదు అన్నారు. 2018 ఎన్నికల ముందు కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించేటప్పుడు బస్సులు పెట్టి సీఎం కేసీఆర్ రైతులకు ప్రాజెక్టు చూపించారని,ప్రస్తుతము కూడా కూడా ఇదే రైతులకు బస్సులు పెట్టి కుంగిన మేడిగడ్డ ప్రాజెక్టు చూపించగలరా అని ఆయన ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు మేడిగడ్డ ముఖ్యమైన ఆనకట్ట అని ఈ ఆనకట్ట కుంగితే కేంద్రంలో ఉన్న బిజెపి స్పందించడం లేదు అన్నారు. చిన్న చిన్న నేరాలు జరిగితేనే సిఐడి,ఈడి,సీబీఐ,తో విచారణ జరిపించే ఈ బిజెపి ప్రభుత్వం మేడిగడ్డ ఆనకట్ట కుంగితే ఎందుకు స్పందించడం లేదు అన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మేడిగడ్డ ఆనకట్టపై సంబంధిత ప్రత్యేక అధికారులతో దర్యాప్తు జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విషయంపై ప్రధానమంత్రి మోడీ,అమీషా,జల వనరుల శాఖ మంత్రి గజేంద్ర సింగ్ శేకావత్‌లు దర్యాప్తు జరిపించేందుకు ఎందుకు వెనకాడుతున్నారు అన్నారు. టిఆర్ఎస్,బిజెపి రెండు ఒకటే అన్నారు. అనంతరం ఆయా పార్టీలకు చెందినవారు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్యగౌడ్,మండల పార్టీ అధ్యక్షుడుగా జనవేన సదయ్య, నాయకులు పులి ఇంద్రకరణ్‌రెడ్డి,ఎమ్‌డి మునీర్,అల్లం దేవేందర్, క్రాంతి,బంగారు రమేష్,సబ్బని రాజమల్లు, ద్యాగెటి రామచంద్రం,తదితరులు ఉన్నారు.

# టిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి పలసల జోరు



**ఎలిగేడు,ప్రభాతవార్త :**
టిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి గత వారం రోజుల నుండి చేరికల జోరు ఊపందుకుంది ఎలిగేడు మండలం శివపల్లి గ్రామంలోని టీపీసీసీ ఉపాధ్యక్షుడు చింతకుంట విజయరమణారావు స్వగృహంలో జూలపల్లి మండలం నాగులపల్లి గ్రామానికి చెదిన వార్డు సభ్యులు మాజీ వార్డు సభ్యులు టిఆర్ఎస్ వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వేల్పుల రజిత రాజు,మల్లారపు రాజమ్మ,కందుకూరి మల్లేశం, లచ్చయ్య, పంబాల సాగర్,మహేష్,శివ గణేష్‌లతో పాటు పలువురికి టీపీసీసీ ఉపాధ్యక్షుడు చింతకుంట విజయరమణావు పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్నారు. నవంబర్లో జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గొట్టె ముక్కుల రవీందర్‌రెడ్డి, దుగ్యాల సంతోష్‌రావు,గోశిక రామచంద్రం, అంజయ్య,రవి,సాయిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఎలిగేడు వైస్ ఎంపీపీ టిఆర్ఎస్‌కు రాజీనామా



**ఎలిగేడు,ప్రభాతవార్త :**
ఎలిగేడు మండల ప్రజాపరిషత్ వైస్ ఎంపీపీ టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు బుర్రవీరస్వామిగౌడ్ టిఆర్ఎస్ పార్టీ తన క్రియాశీల సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 13 సంవత్సరాలుగా టిఆర్ఎస్ పార్టీకి ఎన్నో సేవలు అందించి తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న బుర్ర రాజనామను ప్రకటించి తన రాజీనామా లేఖను పార్టీ జిల్లా అధ్యక్షుడు పుట్ట మధుకు మండల పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి రామిరెడ్డికి పంపిస్తున్నట్లు తెలిపారు. ఒకటి రెండు రోజుల్లో తన రాజకీయ భవిష్యత్తుపై నిర్ణయం తీసుకుంటానన్నారు.

## అంగరంగ వైభవంగా దుర్గాదేవి నిమజ్జన శోభాయాత్ర

**జూలపల్లి,ప్రభాతవార్త :**
దుర్గామాత శోభ యాత్ర,ఈ మేరకు మంగళవారం రోజున జూలపల్లి మండలంలోని అబ్బాపూర్ గ్రామంలో అంగరంగ వైభవంగా దుర్గామాత శోభయాత్రలో భక్తులు ఆటపాటలతో నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అనంతరం గోదావరినదిలో నిమజ్జనం చేశారు.



# చొప్పదండి వార్త



## పేకాట రాయుళ్ల అరెస్టు

**ఖానాపురం, అక్టోబర్ 24, ప్రభాతవార్త**



మండలంలోని మను బోతులగడ్డ గ్రామ సమీపంలో గల పంట పొలాల్లోని చెట్ల వద్ద పేకాట ఆడుతున్న కొంత మంది యువకులను పోలీసులు అదుపులో తీసుకున్నట్లు ఎస్ఐ మాదవ్ పేర్కొన్నారు. అరెస్టు అయిన వారిలో సూర ఆరోగ్యం, సూర రాజు, శివరాత్రి మోహన్, శివరాత్రి సురేష్ ఉన్నారు. వారి వద్ద నుంచి 6320 నగదును స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు.

## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరిక

**నెక్కొండ, అక్టోబర్ 24, ప్రభాతవార్త**



మండలంలోని సూరిపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ శాసనసభ్యులు మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో వేమ రమేష్, వనం రాజు, వనం పెంటయ్య, బొంత సారయ్య, బొంత సదన్న, పల్లకొండ చిన్న సారంగం, సూర ఐలయ్య, నర్సంపేట మాజీ శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, నెక్కొండ మండల పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండి శివకుమార్, మండల నాయకులు కుసుమ చెన్నకేశవులు, మండల అధ్యక్షులు మాదాటి శ్రీనివాస్, మండల అధ్యక్షులు రావుల మహిపాల్‌రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు మందుల కవిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా దుర్గామాత నిమజ్జన వేడుకలు

**చెన్నారావుపేట, అక్టోబర్ 24, ప్రభాతవార్త**

దుర్గామాత నిమజ్జన వేడుకలు మండలంలో మంగళవారం వైభవంగా జరిగాయి. మండల కేంద్రం చెన్నారావుపేట అలాగే అక్కల్‌చెడతో పాటు మరికొన్ని గ్రామాల్లో దుర్గామాత విగ్రహాలను ప్రతిష్టింప చేశారు. తొమ్మిది రోజుల పాటు దుర్గామాతకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని రోజుకో రీతిలో అమ్మవారిని అలంకరించారు. చివరి రోజు దుర్గామాతను దర్శించుకొని భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామాల్లో పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు. అనంతరం సమీపంలోని చెరువులో నిమజ్జనం చేశారు.



# చౌటుప్పల్ ఘనంగా దసరా వేడుకలు





**చౌటుప్పల్, అక్టోబర్ 24 ప్రభాతవార్త**

చౌటుప్పల్ మండల వ్యాప్తంగా సోమవారం విజయ దశమి పర్వదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పల్లె పల్లెలో భక్తి భావంతో దసరా వేడుకలను జరుపుకున్నారు. జమ్మి చెట్ల వద్ద శమి పూజలు చేశారు. చెడుపై మంచి విజయం సాధించిన దినంగా భావిస్తూ నరకాసుర వద్ద గావించారు. గ్రామాల్లోని వివిధ ప్రధాన ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామ శివారులో జమ్మిచెట్టుకు మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు సంధ్య దంపతులు, వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్, ఆలయ పూజారి పెద్ది సుధాకర్‌శర్మ, పట్టణ ప్రముఖులు, మున్సిపల్ కౌన్సిలర్లు పెద్ద ఎత్తున పాల్గొని పూజలు జరిపారు. ప్రధాన ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిన్నా పెద్దా తేడా లేకుండా ఒకరికొకరు జమ్మి ఆకు పెట్టుకుంటూ శుభా కాంక్షలు తెలియజేసుకున్నారు. పలు గ్రామాల్లో దుర్గాదేవి నవరాత్రోత్సవాల వేడుకలను పూర్తిచేసుకొని నిమజ్జనం గావించారు. మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్ సమీపంలో జాతీయ రహదారి వద్ద ఏర్పాటు చేసిన రావణాసుర వదను మున్సిపల్ చైర్మన్ రాజు, ఎసిపి మొగిలయ్యలు గావించారు. దసరా సందర్భంగా మండలంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ ఇన్స్‌పెక్టర్ దేవేందర్ ఆధ్వర్యంలో ఆయా గ్రామాల పోలీస్ అధికారులతో సమీక్షించారు. ప్రశాంతమైన వాతావరణంలో దసరా వేడుకలను జరుపు కోవడం పట్ల అధికారులు, ప్రజా ప్రతి నిధులు హర్షం వ్యక్తం చేశారు. వేడుకల్లో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, వార్డు కౌన్సిలర్లు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపి టిసిలు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీహరిహర పుత్ర అయ్యప్ప సన్నిధిలో అన్నదానం

**అనంతగిరి, ప్రభాతవార్త :**



తెలంగాణా శబరిమల అనంతరగిరి శ్రీహరిహరపుత్ర అప్పయ్య సన్నిధిలో నిర్వహించే అన్నదాన కార్యక్రమంలో భాగంగా మంగళవారం అయ్యప్ప స్వాములకు, భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్న దాతలకు అయ్యప్ప స్వామి అనుగ్రహం ఉండాలని, దాతల ద్వారా అన్నదాన కార్యక్రమం నిర్విరామంగా కొనసాగాలని అయ్యప్పను దేవస్థాన కమిటీ సభ్యులు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు గురుస్వామి యరసాని రవిస్వామి, గడిడేపల్లి ఉపేందర్, అంకతి శ్రీను గురుస్వామి, అధిక సంఖ్యలో దీక్షాధారణ స్వాములు పాల్గొన్నారు. కాగా మంగళవారం కొండపల్లి శ్రీవాత్సవ్, కావ్య దంపతులు, వారి కుమారుడు శ్రీహాన్ అన్నదాన కార్యక్రమాన్ని జరిపించారు.

## దుర్గామాత ఉత్సవానికి ఘనంగా నిమజ్జనం

**చౌటుప్పల్, అక్టోబర్ 24 ప్రభాతవార్త**

చౌటుప్పల్ పట్టణంలో శ్రీశ్రీశ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో ప్రతిష్టింపజేసిన దుర్గామాత ఉత్సవ విగ్రహానికి మంగళవారం నిమజ్జనం గావించారు. ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఒడిబియ్యంను మహిళా భక్తులు పోశారు. అనంతరం అమ్మవారి చీరను వేళం పాట వేయగా మునుకుంట్ల పద్మావతి సత్యనారాయణగౌడ్ దక్కించుకున్నారు. గత నవ రాత్రులు ప్రత్యేక పూజలు అందుకున్న దుర్గామాత విగ్రహానికి ప్రత్యేకంగా తయారు చేసిన వాహనంలో ఊరేగింపు నిర్వహించి స్థానిక గ్రామ చెరువులో నిమజ్జనం గావించారు. వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు-సంధ్య దంపతులు, మున్సిపల్ వైస్ చైర్మన్ బతుతల శ్రీశైలంగౌడ్, ఆలయ కమిటీ మాజీ అధ్యక్షులు దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, ఆలయ మాజీ ధర్మకర్తలు మునుకుంట్ల



సత్యనారాయణ, ఉప్పల కుసుమ కృష్ణమూర్తి, పస్తం గంగరాములు, జక్కర్తి శేఖర్, గుజ్జుల సురేందర్‌రెడ్డి, దాడి సురేందర్‌రెడ్డి, బొడ్డు రాజేందర్‌రెడ్డి, నల్ల పర్వతాలు, చింతల తిరుమల్‌రెడ్డి, మామిడి రాములు, దాడి పద్మ సురేందర్‌రెడ్డి, చింతకింది అంజయ్య, కాసుల వెంకటేశం, మారం శ్రావని, సుర్వి శ్రావణి, పాండాల కిరణ్, సంగమేశ్వర్, ఆలయ అర్చకులు పెద్ద సుధాకర్ శర్మ, కిషోర్ శర్మ తదితరులున్నారు.

## పోలీస్‌స్టేషన్‌లో ఆయుధపూజ

**గరిడేపల్లి, అక్టోబర్ 24 ప్రభాతవార్త**



మండల కేంద్రమైన గరిడేపల్లి పోలీస్‌స్టేషన్‌లో దసరా పండుగ సందర్భంగా మంగళవారం ఆయుధపూజ నిర్వహించారు. ప్రతి సంవత్సరం పోలీస్‌స్టేషన్‌లో దసరా పండుగరోజు ఆయుధపూజ నిర్వహించటం ఆనవాయితీగా జరుగుతుంది. స్థానిక ఆలయ పూజారి కొంపెల్ల కృష్ణారావు ఆయుధపూజ నిర్వహించారు. కార్యక్రమంలో గరిడేపల్లి ఎస ఐ వెంకటరెడ్డి, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మండలి చైర్మన్ గుత్తా, ఎమ్మెల్యే చిరుమర్తికి విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ నాయకులు

**చిట్యాలరూరల్, అక్టోబర్ 24, ప్రభాతవార్త**

విజయదశమిని పురస్కరించుకుని మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు మంగళవారం తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యలను మర్యాదపూర్వకంగా వేర్వేరుగా కలిసి శాలువాలతో సత్కరించి, జమ్మి ఆకు ఇచ్చి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆవుల అయిలయ్య, కార్యదర్శి కల్లూరి మల్లారెడ్డి, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, రాచకొండ కిష్టయ్య, సర్పంచులు కక్కిరేణి బొందయ్య, మర్రి జలెందర్ రెడ్డి, ఉపసర్పంచ్ బాతరాజు రవీందర్, మహంకాళి మచ్చేందర్, దేవాలయ చైర్మన్లు చెరుకు మధుసూదన్, బొంతల రామకృష్ణారెడ్డి, బాలగోని బాలరాజు గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చింతకింది వెంకటేష్, ఆవుల నాగరాజు, భీమిడి చిన్నవెంకట్ రెడ్డి, పంతంగి మధనాచారి, మారగోని శివశంకర్ గౌడ్, అరూరి శ్రీశైలం ఉన్నారు.



## అంబరాన్నంటిన దసరా సంబురాలు

### ఆలయాల్లో ప్రత్యేక పూజలు

**చిట్యాలరూరల్, అక్టోబర్ 24, ప్రభాతవార్త**

చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయదశమి (దసరా) వేడుకలను మంగళవారం చిట్యాల మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల ప్రజలు భక్తిశ్రద్ధలతో అంబరాన్నంటేలా సంబురాలను ఘనంగా జరుపుకున్నారు. అత్యంత పెద్ద పండుగగా భావించే దసరాకు తమ ఆడపడుచులను ఇళ్లకు పిలిపించుకొని కుటుంబ సభ్యులంతా ఆనందంగా గడిపారు. ఉదయం ఆలయాలకు వెళ్లి వాహనాలు, ఆయుధాలకు పూజలు చేశారు. సాయంత్రం నూతన వస్త్రాలు ధరించి జమ్మి చెట్టు వద్ద శమీ పూజలు నిర్వహించి, జమ్మి ఆకును కోసుకుని, పాలపిట్టను దర్శించుకున్నారు. జమ్మి ఆకు పంచుకొని ఆత్మీయ ఒకరికొకరు ఆలింగనం చేసుకుని దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. రాత్రి గ్రామ ప్రధాన కూడళ్లలో రావణ ప్రతిమ దహనం కార్యక్రమాలు నిర్వహించారు.



## రాజరాజేశ్వరి దేవి అలంకారంలో దర్శనమిచ్చిన అమ్మవారు

**నార్కట్‌పల్లి, అక్టోబర్ 24 ప్రభాతవార్త**

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను మండలమంతటా ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాలలో భాగంగా చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయంలో అమ్మవారి గుడిలో కొలువుదీరిన పార్వతీ అమ్మవారు సోమవారం ఉదయం మహిశాసుర మర్ధినీ దేవిగా, సాయం కాలం రాజరాజేశ్వరి దేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. గ్రామంలోని దేవాలయంలో ఉదయం గ్రామస్థుల సమక్షంలో ఆయుధ పూజ, సాయం కాలం శమీ పూజ, దసరా పండుగను ఘనంగా నిర్వహించు కున్నారు. అమ్మవారి ఆలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు, సమస్త గ్రామస్థులకు శుభం చేకూరాలని ఆశీర్వదించారు



# స్కూల్ స్వీపర్ల బకాయి వేతనాలు చెల్లించాలి

మోత్కూరు ప్రభాతవార్త:

స్కూల్ స్వీపర్లు చెలించ వలసిన, జూలై, ఆగస్ట్ నెలల బకాయిలు వేతనాలు వెంటనే చెల్లించాలని, సీపీఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రకటన ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన మోత్కూరులో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్ విద్యాసంస్థలకు అనుమతులను ఇస్తూ, ప్రభుత్వ పాఠశాలలను నిర్లక్ష్యం చేస్తుందని, గతంలో మోత్కూరు మండలంలోనే వివిధ ప్రభుత్వ పాఠశాలలో దాదాపు ముప్పై ఆరుమంది స్వీపర్లుగా పని చేసేవారని, కానీ ప్రభుత్వ విధానాలతో కొన్ని పాఠశాలలు మూత పడగా, కొంత మంది స్వపర్లు పదవి విరమణ చేయడంతో, ప్రస్తుతం మండలంలో కేవలం ఐదుగురు మాత్రమే స్కూల్లలో స్వీపర్లుగా పని చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో స్వీపర్లును నియమించక పోవడంతో, పాఠశాలలు పరిశుభ్రత లోపించిందని, పిల్లలకు మంచినీరు, అనేక పనులకు స్వీపర్లు లేకపోవడంతో, ఉపాధ్యయులకు పని భారం పెరిగిందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా, స్వపర్లు నియామకాలు చేపట్టాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రస్తుత వేతనం నాలుగు వేలు కాగా, వేతనాలు పెంచాలని, కోరుతూ రెండు నెలల సమ్మె నిర్వహించారని తెలిపారు. ప్రస్తుతం 1993లోపు పనిచేస్తున్న వారికి రూ.1625లు మాత్రమే ప్రభుత్వ వేతనం చెల్లిస్తున్నారని, వారిపట్ల ప్రభుత్వం కనికరించి, రెండు నెలల బకాయి వేతనాలు చెల్లించటంతో పాటు, వేతనాలు పెంచాలని. ఉద్యోగ భద్రత కల్పిస్తూ, స్వీపర్ల నియామకాలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## గంధమల్ల గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరిన యువకులు

తుర్కపల్లి, ప్రభాతవార్త :



తుర్కపల్లి మండలం గంధమల్ల గ్రామంలో శివాజీ యూత్, శ్రీకృష్ణ యూత్, ఫ్రెండ్స్ యూత్, ఆదర్శ యూత్ సభ్యులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా చేరిన వారు మాట్లాడుతూ .. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య సేవా కార్యక్రమాలను చూసి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎలుగల వెంకటేశ్వర్లు, బొత్తా రాములు, పెద్దగళ్ళ కిష్టయ్య, కుంభం వెంకటేష్, సుధగాని కిరణ్‌గౌడ్, గ్రామశాఖ అధ్యక్షుడు జినుకల ఎల్లేష్, కూకట్ల శ్రీకాంత్, ఆవుల క్రిష్ణమూర్తి, బోలు దయానంద్, తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్దలతో దుర్గామాత నిమజ్జన శోభాయాత్ర

రాజాపేట ప్రభాతవార్త:



రాజపేట మండలంలో దుర్గామాత నిమజ్జన శోభాయాత్ర మంగళవారం సాయంత్రం అత్యంత భక్తి శ్రద్దలతో చేపట్టారు. నిజరూప దర్శనంలో అమ్మవారు భక్తులకు ఆశీర్వదించగా ప్రత్యేక వాహనంలో నృత్యాలు చేసుకుంటూ పాటలు పాడుకుంటూ నిమజ్జన శోభాయాత్ర సాగింది. ఈ సందర్భంగా ప్రసాద వితరణ చేపట్టారు. రాజపేట ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ కూడలి వద్ద ఏర్పాటుచేసిన అమ్మవారి విగ్రహం దాత దాచేపల్లి శ్రీనివాస్ స్వరూప దంపతులకు ప్రత్యేకంగా సత్కారం చేసి కృతజ్ఞతలు చెప్పారు. వచ్చే ఏడాది విగ్రహాదాత అరిగే లక్ష్మినారాయణ అందజేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## శ్రీ రామకృష్ణసాయి మందిరంలో జడ్జి దంపతులకు ప్రత్యేక పూజలు

రాజాపేట, ప్రభాతవార్త :



రాజాపేటలోని శ్రీరామకృష్ణ సాయి మందిరంలో వనపర్తి జడ్జి బండారి శ్రీలత బాలరాజు దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. వరుసగా మూడు రోజులపాటు సద్దుల బతుకమ్మ దసరా మంగళవారం రోజులలో ఆలయాన్ని దర్శించుకుని దేవత మూర్తులకు ప్రత్యేక పూజలు గావించారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ అష్టోత్తర పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేసి వేద ఆశీర్వచనం చేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆకిరెడ్డి రమేష్ సరళ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. సద్దుల బతుకమ్మ దసరా పుజల్లో జడ్జి పాల్గొన్నారు.

## వృద్ధులకు అంబేద్కర్ సేవా సమితి చేయూత

అడ్డగూడూరు, ప్రభాతవార్త :



మండలంలోని చోళ్ళరామారం గ్రామంలో పేదరికంలో ఉన్న వృద్ధులకు అంబేద్కర్ సేవా సమితి చేయూతనందించారు. పేదలకు సేవ చేయాలనే లక్ష్యంతో గ్రామానికి చెందిన కొంతమంది యువకులు ఇటీవలనే ఆ సేవా సమితిని స్థాపించారు. అందులో భాగంగానే మంగళవారం తమ సొంత డబ్బులతో పేదరికంలో మగ్గుతూ ఒంటరి వృద్ధుడైన రాయల సామేలుకు రూ.4వేలు, అదేవిధంగా జీవనమే భారంగా ఉన్న మందుల పూలమ్మకు రూ.4వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. భవిష్యత్తులో మరింత మంది పేదలకు ఆర్థిక సహాయం అందిస్తూ తమ సేవా సమితి ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మందుల రాజేష్, మందుల ప్రశాంత్, గూడెల్లి గణేష్, మందుల శ్రీకాంత్, మందుల మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

## రాజాపేటలో ఘనంగా దసరా ఉత్సవాలు

రాజాపేట ప్రభాతవార్త:



రాజపేట మండలంలో దసరా పండుగ ఉత్సవాలు సోమవారం ఘనంగా జరిగాయి. ఉదయం నుండే పండుగ వాతావరణం నెలకొంది. కొత్తబట్టలు ధరించి పాలపిట్ట దర్శనం చేసుకుని గ్రామంలోని ఆలయాలను సందర్శించారు. షమీ పూజా కార్యక్రమాలు పాల్గొన్నారు. ఒకరికొకరు జమ్మిని పంచుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్నారు. రాజాపేటలోని శ్రీరామకృష్ణ సాయి మందిరంలో ఎప్పటిలాగే షమీ వృక్ష పూజను ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ నిర్వహించారు. కంకణా ధారన చేశారు. ఆశీర్వచం చేసి తీర్థప్రసాదాలు అందజేసి జమ్మిని పంచి పెట్టారు. ఈ కార్యక్రమంఓల భక్తులు అధిక సఖ్యంలో పాల్గొన్నారు. పసుపు, కుంకుమ అక్షింతలతో షమీ పూజ సందర్భంగా శ్లోకాన్ని రాయించి శమీ వృక్ష ప్రదక్షిణ చేయించి పండుగ విశేతను వివరించారు.

## బీఆర్ఎస్ పార్టీలో భారీగా చేరికలు

మోత్కూరు, ప్రభాతవార్త :



మోత్కూరు మండల పాటిమట్ల గ్రామంలో మంగళవారం బీఆర్ఎస్ పార్టీలో భారీగా యువకులు, ఓటర్లు చేరారు. వీరికి బీఆర్ఎస్ పార్టీ నాయకులు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ .. బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్, రైతుబంధు సమితి మండలం అధ్యక్షులు రచ్చ లక్ష్మి నరసింహా రెడ్డి, సర్పంచ్ దొండే బోయిన మల్లేష్, రైతుబంధు సమితి మండలం అధ్యక్షులు కొండ సోమలు, మండల ప్రధాన కార్యదర్శి గిరిగాని శీను, గ్రామశాఖ అధ్యక్షుడు బండిరాజు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలోకి చేరడం జరిగింది.

## ఘనంగా విజయదశమి వేడుకలు

అడ్డగూడూరు, ప్రభాతవార్త ::

పరిధిలోని అన్ని గ్రామాల్లో సోమవారం దసరా పండుగ ఉత్సవాలు ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. దశమి పండుగ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా ఈ దసరా పండుగను జరుపుకున్నారు. కొత్త బట్టలు ధరించి పాలపిట్టను దర్శించుకుని ఊరువాడ ముస్తాబై శమీ వృక్షానికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయాలకు చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఒకరిని ఒకరు ఆలింగనం చేసుకుంటూ నమస్కారంతో దసరా పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఆయా గ్రామాల సర్పంచ్‌లు ఎంపీటీసీలు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా దసరా పండుగ వేడుకలు

సైదాపూర్, ప్రభాత వార్త:

సైదాపూర్ మండలంలోని వెన్కెపల్లి గ్రామంలో సోమవారం బతుకమ్మ బండ వద్ద గ్రామ సర్పంచ్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కొండ గణేష్ ఆధ్వర్యంలో దుర్గామాత పూజలు నిర్వహించి ఆనందంగా జమ్మిని ఒకరినొకరు పంచుకుని అంగరంగ వైభవంగా దసరా పండుగ వేడుకలు జరుపుకున్నారు. అనంతరం రావణుడిని దహన కార్యక్రమాన్ని నిర్వహించి అందులో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. భరత నాట్యం, కొలాటాలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా కొండ గణేష్ మాట్లాడుతూ.... ఈ దసరా పండుగ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు మన అందరిపై ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఆరోగ్యం, ఉప సర్పంచ్ కొత్త మధుసూదన్ రెడ్డి, కార్యదర్శి జక్కి తిరుమల,



వార్డు సభ్యులు దుంపేటి ఆంజనేయులు, ఈరాల శ్రీనివాస్, గడ్డం శేఖర్, పల్లెమీది కుమారస్వామి, కనుకుంట్ల రమ రాజు, కొత్త లక్ష్మి, మునిపాల సమత, సుంక ఉమ ఆంజనేయులు, కారోబార్ గడ్డం రమేష్, గ్రామ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని డిజె పాటలకు కోలాటాలు వేశారు. గ్రామ ప్రజలు, సిబ్బంది పాల్గొన్నారు.

# మంథని వార్త



# ఘనంగా విజయదశమి వేడుకలు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాలలో విజయదశమి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు.పట్టణంలోని జంబిక దేవత జమ్మి చెట్టుని ఏర్పాటు చేసి జగిత్యాల ఆర్డీవో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం జంబి ఆకు స్వీకరించి ఒకరికొకరు దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు.అనంతరం పట్టణంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో విజయదశమి సందర్భంగా స్థానిక గడియారం దగ్గర గల ధర్మస్థలిలో జరిగిన ధ్వజారోహణ కార్యక్రమం.ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ పట్టణ అధ్యక్షులు జిట్టవేణి అరుణ్ ధ్వజారోహణ చేశారు.ఈ సందర్భంగా విహెచ్‌పి గౌరవ అధ్యక్షులు వెంకట రాజిరెడ్డి మాట్లాడుతూ విజయదశమి జమ్మి చెట్టు యొక్క పాలపిట్ట యొక్క ప్రాముఖ్యతను గుర్తు చేశారు.తర్వాత మన ధర్మస్థలి నాటినుండి ఈరోజు వరకు ఇక్కడ ద్వాచారోహణ జరుగుతుందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా సహ కార్యదర్శి గాజోజు సంతోష్,కోశాధికారి మామిడాల రాములు,నగర ప్రఖండ ప్రముఖ శ్రీధర్,భూమేష్,తౌటు రామచంద్రం,ఆర్ఎస్ఎస్ సభ్యులు,భారత్‌సురక్ష సమితి సభ్యులు,బిఎమ్ఎస్ సభ్యులు,సామాజిక సమరసిత సభ్యులు,హిందూ వాహిని సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# కనుల పండువగా విజయదశమి వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త



పవిత్ర ఆశ్వీయుజ శుద్ధ దశమి పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణంతో పాటూ మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు దసరా వేడుకలను సోమవారం కనుల పండువగా జరుపుకున్నారు. పట్టణంలోని అతిపురాతన ఆలయమైన శ్రీవేంకటేశ్వరాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఆవరణలో, పట్టణ శివారులోని జంబి గద్ద వద్ద గల జంబిచెట్టు వరకు స్వామివారు అశ్వవాహనంపై చేరుకొనిఆయుధ, శమీపూజలు చేపట్టారు. ఈ సందర్భంగా భక్తులు "శమి శమయతే పాపం... శమి శత్రు వినాశనం.... అర్జునస్య ధనుర్ధారీ.... రామస్య ప్రియదర్శినే...." అంటూ జమ్మి ఆకులను ఒకరికొకరు ఇచ్చుకుంటూ ఆలింగనం చేసుకొని విజయదశమి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. భక్తులు నూతన వ స్త్రాలను ధరించి, పట్టణంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో బారులు తీరి శ్రీపద్మావతి, గోదాదేవి సమేత శ్రీవారిని దర్శించుకున్నారు. ఈ వేడుకల్లో కోరుట్ల ఎమె ్మల్యే దంపతులు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు -సరోజనలు, బీఆర్ఎస్ అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్‌లు పాల్గొని పూజలు నిర్వహించుకున్నారు. దసరా సందర్భంగా పట్టణంలోని ఆలయాలన్ని భక్తులతో కిటకిటలాడాయి. అనంతరం కౌరవులపై పాండవుల విజయానికి గుర్తుగా నిలిచిన జమ్మి చెట్టు ఆకులను కోసి ఒకరినొకరు పంచుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. దేవీ శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా గత 9రోజులుగా జరుగుతున్న దుర్గా నవరాత్రోత్సవాల ముగింపు ఉద్వాసన పూజలతో నవరాత్రులు ముగిసాయి. స్థానిక గడిబురుజు ప్రాంతంలో మహిషి సంహరణ చేశారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కోరుట్ల సీఐ ప్రవీణ్‌కుమార్, ఎస్సై కిరణ్‌కుమార్ నేతృత్వంలో పోలీసులు బందోబస్తు చేపట్టారు.

# ధర్మపురి బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎస్.కుమార్ ఎంపిక పట్ల హర్షం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



ధర్మపురి నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎస్.కుమార్ నియామకం పట్ల బిజెపి శ్రేణులు,కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.బిజెపి అధిష్టానం రాష్ట్రం లో ఎమ్మెల్యే అభ్యర్థుల్లో మొదటి దపలోనే ఎస్.కుమార్ పేరు ప్రకటించిన విషయం తెలిసిందే.కాగా ధర్మపురి బిజెపి టికెట్‌కై ఆశావాహులు వివేక్ వెంకటస్వామి ,ఖ్యాతం వెంకట రమణ,డాక్టర్ లక్ష్మణ్,కన్నం అంజయ్యలు టికెట్ కోసం ప్రయత్నాలు చేసినప్పటికీ అధిష్టానం ఎస్.కుమార్ పేరు ప్రకటించింది.దీంతో నియోజకవర్గంలో పార్టీ శ్రేణులు కార్యకర్తలు సంబరాలు చేసుకుంటున్నారు.పూర్తిపేరు సొగలా కుమార్,ఎస్సీ మాల,53 పెద్దపల్లి,ఎల్ఎల్ఎమ్,ఎల్ఎల్‌బి,ఎంఎ,ఎంసిజె,బిసిజె,బిఎ చేశారు.2021లో బిజెపి జాతీయ కార్యదర్శి,జాతీయ ఎస్సీ మెర్చా,భాజాపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు,ఎంపిగా,ఎమ్మెల్యేగా మున్సిపల్ ఎన్నికల్లో కూడా పోటీ చేశారు.

# కోరుట్ల నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా

## ధర్మపురి అరవింద్ నియామకం పట్ల బిజెపి శ్రేణులు హర్షం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



కోరుట్ల నియోజకవర్గం బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎంపి ధర్మపురి అరవింద్‌ను అధిష్టానం ప్రకటించడం పట్ల కోరుట్ల బిజెపి శ్రే ణు లు ,కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.కాగా రాష్ట్రంలో అధిష్టానం మొదటి దఫాలోనే బిజెపి అభ్యర్థులను ప్రకటించడం అందులో కోరుట్ల నియెజకవర్గం బిజెపి అభ్యర్థిగా ధ ర్మపురి అరవింద్‌ను ఎంపిక చేశారు.ఈ నేపథ్యంలో కోరుట్ల నియోజకవర్గం ఎమ్మెల్యే టికెట్‌కై ఆశావాహులు డాక్టర్ జెఎన్ వెంకట్,సాంబారి ప్రభాకర్,సురభి నవీన్,ఆకుల లింగారెడ్డి,వైద్యులు చిట్నేని రఘు టికెట్ ఆశించారు.కాగా అధిష్టానం ఎంపి అరవింద్‌కు టికెట్ కేటాయించడంతో బిజెపి పార్టీ నాయకులు శ్రేణులు కార్యకర్తలు సంబరాలు చేసుకుంటున్నారు.అరవింద్ వయస్సు 47 సంవత్సరాలు,ఇద్దరు కొడుకులు,కులం ఓబిసి,చిరునామా బంజా హైదరాబాద్ 164ఎ రోడ్డు నెం.12,ప్రస్తుత చిరునామా 15,బల్వంత్‌రాయ్ మెహతా లేన్ న్యూఢిల్లీ -1.

# మానకొండూర్‌లో గెలుపు రసమయిదే

## - బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి

తిమ్మాపూర్,ప్రబాత వార్త:

మండలంలోని మన్నెంపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖఅద్యక్షులు పొన్నం అనిల్ గౌడ్ ఆద్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి హజరై మట్లాడుతూ నవంబర్ 30న జరిగే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని పార్టీ కార్యకర్తలు పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని,ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ,అబివృద్ధి పనులను ప్రజలకు తెలియజేయాలని తెలిపారు.రానున్నఎన్నికల్లో మానకొండూర్‌లో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అత్యధిక మెజార్టీతో విజయం సాదిస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలోసర్పంచ్ మేడి అంజయ్య,ఉపసర్పంచ్ పొన్నం అనిల్ గౌడ్,ఆత్మకమిటీ చైర్మన్ పాశం అశోక్ రెడ్డి ,కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

# ఓబులాపూర్ లో పేకాట శిబిరంపై పోలీసుల దాడి

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండలం ఓబులాపూర్ గ్రామ శివారులో పేకాట ఆడుతున్న శిబిరంపై మంగళవారం రాత్రి మల్యాల పోలీసులు మెరుపు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా పేకాట ఆడుతున్న ఓబులాపూర్ గ్రామానికి చెందిన బండి అశోక్, కాటేపల్లి మహిపాల్ రెడ్డి, జగిత్యాలకు చెందిన రాము వద్ద 8100 రూపాయలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మల్యాల ఎస్ఐ తీగల అశోక్ తెలిపారు.

# మల్యాలలో దసరా వేడుకల్లో ఎస్ఐ కి స్వల్ప గాయం

మల్యాల, ప్రభాత వార్త:

విజయదశమి సందర్భంగా మల్యాల మండల కేంద్రంలో శమి పూజ సందర్భంగా బందోబస్తు నిర్వహిస్తున్న మల్యాల ఎస్ఐ కుమారస్వామికి స్వల్ప గాయం అయ్యింది. సాంప్రదాయ రీతిలో షమీ పూజ సందర్భంగా మేకపోతు కత్తితో బలి తీసే సందర్భంలో కత్తికి ఉన్న రక్తంతో బొట్టు పెట్టుకునే క్రమంలో ఎటువంటి తోపులాట, ఘర్షణ కాకుండా మల్యాల ఎస్ఐ కుమారస్వామి ప్రజలను సముదాయించే క్రమంలో ఆయన చేతి వేలికి చిన్న గాయమైంది. ఇదిలా ఉండగా దసరా సందర్భంగా మండలంలో సోమవారం జమ్మి పూజ జరిపిన అనంతరం ఒకరికొకరు జమ్మి ఆకు తెచ్చుకుని తమ ప్రేమానుబంధాలను చాటుకున్నారు.

# వాహనాల తనిఖీలో 99,000 పట్టివేత

రామగిరి-ప్రభాతవార్త

రామగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని కల్వచర్ల వద్ద రామగిరి ఎస్సై ఆద్వర్యంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా ఎన్నికల కోడ్ ప్రకారం ఎటువంటి ఆధారాలు లేకుండా మంథని మండలం,లక్కేపూర్ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి దగ్గర 99,000 వేల రూపాయల నగదు సరైన ధ్రువ పత్రాలు లేకుండా తీసుకోని పోవుచుండగా వాటిని జప్తు చేయడం జరిగిందని రామగిరి ఎస్సై కటికే రవి ప్రసాద్ తెలిపారు.తర్వాత అట్టి రూపాయలను సంబంధిత అధికారులకు తగు చర్యల నిమిత్తం పంపడం జరిగిందన్నారు.ఎన్నికల నియామవళి ఉల్లంఘించిన వారిపై తప్పకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

రామగిరి-ప్రభాతవార్త

రామగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని పన్నూర్ ఎక్స్ రోడ్ వద్ద సోమవారం గుర్తుతెలియని ఆటో ఢీకొని లొంక కేసారం గ్రామానికి చెందిన కారుపాకల సదయ్య(40) తండ్రి ఎల్లయ్య మృతిచెందాడు.తెనుగు కులానికి చెందిన సదయ్య తన మోటర్ సైకిల్ పై బేగంపేట గ్రామంలోని తన అత్తగారింటికి వెళ్తుండగా సాయంత్రం సమయంలో గుర్తుతెలియని ఆటో ఢీకొట్టగా తలకు తీవ్ర రక్త స్రావం జరుగగా,వెంటనే చికిత్స నిమిత్తం గోదావరిఖని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించగా డాక్టర్ల సూచనలపై మెరుగైన వైద్యం కొరకు హైదరాబాద్ కు తరలిస్తుండగా మార్గమద్యంలో చనిపోయాడు.మృతుని తల్లి కారుపాకల రాజమ్మ (70) ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చయనైనదని రామగిరి ఎస్సై తెలిపారు.

# వైభవంగా విజయదశమి వేడుకలు



**ధర్మపురి,ప్రభాతవార్త :** ధర్మపురి మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో విజయదశమి వేడుకల్ని మంగళవారం వైభవంగా నిర్వహించారు.వేడుకల్లో భాగంగా స్థానికులు తమ ఇండ్లలో పూజలు నిర్వహించగా తమ వాహనాలకు సైతం పూజలు నిర్వహించారు.ఉదయం వేళలో శ్రీ లక్ష్మినరసింహ స్వామి ఆలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.సాయంత్రం వేళలో లక్ష్మి నరసింహస్వామి ఆలయంలో శ్రీ యోగా ఉగ్ర లక్ష్మి నరసింహస్వామి వార్ల ఉత్సవ మూర్తులతో పాటు శ్రీ వెంకటేశ్వర స్వామి ఉత్సవమూర్తులను పూలమాలతో ప్రత్యేకంగా అలంకరించి ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన పల్లకిలపై ఆసీనులను చేశారు.అనంతరం దేవాలయం నుండి మంగళ వాయిద్యాలతో ఊరేగింపుగా కమలాపూర్ రోడ్డు వైపు గల శమీ వృక్షం వద్దకు వెళ్లారు.శమీ వృక్షం కింద ఏర్పాటు చేసిన వేదికపై ముగ్గురు స్వాములను ఆసీనులను చేశారు.అనంతరం అర్చకులు మరోసారి స్వామివార్లకు పూజలు నిర్వహించగా వేలాదిమంది భక్తులు పూజల్లో పాల్గొన్నారు.పూజలు నిర్వహించిన అనంతరం తిరిగి ఊరేగింపుగా స్వామి వార్లను దేవాలయానికి తీసుకువచ్చారు.భక్తులు అధిక సంఖ్యలో దేవాలయానికి వెళ్లి మరోసారి స్వామి వార్లను దర్శించుకున్నారు.పరస్పరం పండుగ శుభాకాంక్షలు తెలుపుకుంటూ,ఉదయం నుండి రాత్రి వరకు పండుగ వేడుకల్ని జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్,డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి,జగిత్యాల డిఎస్పీ వెంకటస్వామి,మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తమ్మ,దేవస్థానం అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇందారపు రామన్న,ఈవో శ్రీనివాస్,వివిధ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



# రాజన్నను దర్శించుకున్న రిజిస్టర్ జనరల్ హైకోర్టు ఆఫ్ తెలంగాణ



**వేములవాడ, ప్రభాతవార్త:** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని మంగళవారం హైకోర్టు రిజిస్టర్ జనరల్ ఆఫ్ తెలంగాణ తిరుమల దేవి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. స్వామివారికి కోడె మొక్కులు చెల్లించారు. గర్భాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నాగిరెడ్డి మండపంలో అర్చకులు వేదోక్త ఆశీర్వచనం ఇవ్వగా, ఆలయ అధికారులు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయయ పర్యవేక్షకులు అలీ శంకర్, ప్రొటోకాల్ పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు, పోసాని రాజులు ఉన్నారు.

# అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా జిల్లాలో పటిష్ట బందోబస్తు





**- జిల్లాకు వచ్చిన కేంద్ర సాయిధ పోలీసు బలగాలు**

**- క్రిటికల్ పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి - జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్**

**సిరిసిల్ల టౌన్,ప్రభాతవార్త :** త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనాలు జరగకుండా రాజన్న సిరిసిల్ల పోలీసు సిబ్బందికి సహాయంగా బిఎస్ఎఫ్ రెండు కంపెనిల 200 మంది కేంద్రా సాయిధ పోలీసు బలగాలు రావడం జరిగిందని జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో 100మంది జిల్లా పోలీస్ సిబ్బందితో కలిసి 200 కేంద్ర బలగాలతో కలిసి ప్లాగ్ మార్చ్ వంటి కవాతను జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రశాంత వాతవారణంలో ఎన్నికలు జరిగేలా శాంతి భద్రతల సమస్యలు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. రాబోయే ఎన్నికలకు సంబంధించి జిల్లాకు 200 మంది బృందంతో కూడిన బలగాలు వచ్చాయని త్వరలో మరిన్ని బలగాల వస్తాయని అన్నారు. జిల్లాలో సమస్యత్మక పోలింగ్ కేంద్రాలగా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లాలో మొత్తం 560 పోలింగ్ స్టేషన్ ఉండగా అందులో 118 క్రిటికల్ స్టేషన్స్ గుర్తించడం జరిగిందని అన్నారు. ఎవరైన చట్ట విరుద్ధంగా ప్రవర్తించిన గోడవలు సృష్టించాలని చూసిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరిగుతుదని ఎన్నికలు ప్రశాంత వాతవారణంలో జరిగేలా ప్రతి ఒక్కరు సహకరించాలని అన్నారు. పాత నేరస్తులను ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా బైండోవర్ చేస్తున్నామని అన్నారు. జిల్లా పరిధిలో అవసరమైన ప్రదేశాల్లో 05 చెక్ పోస్టులు పాటుగా డైనమిక్ చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఈ ప్లాగ్ మార్చ్‌లో బిఎస్ఎఫ్ కమాండెంట్ అడిషనల్ కమాండెంట్ సిరిసిల్ల డిఎస్పి ఉదయ్ రెడ్డి, సిఐ ఉపేందర్, అర్ఐ యాదగిరి, ఎస్ఐలు పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ సర్కార్ కు కాలం దగ్గర పడింది

**- మాజీ ఎమ్మెల్యే విజ్జన్న - కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకులు**



**ఓదెల, ప్రభాత వార్త:** సిఎం కేసీఆర్ సర్కార్ కు కాలం దగ్గర పడిందని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీదే విజయం అని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే టిపిసిసి ఉపాధ్యక్షుడు చింతకుంట విజయ రమణ రావు అన్నారు. ఓదెల మండలం శానగొండ గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే టిపిసిసి ఉపాధ్యక్షుడు చింతకుంట విజయ రమణ రావు ఆధ్వర్యంలో గూడెం మాజీ సర్పంచ్ టి. సదయ్య, వార్డు సభ్యులు కార్తీక్, గౌడ సంఘం అధ్యక్షులు రవీందర్, యూత్ అధ్యక్షులు అభిలాష్, యూత్ ఎస్సి సెల్ అధ్యక్షులు ప్రశాంత్, మాజీ వార్డు సభ్యులు కుశలయ్య, రైతు సమన్వయ సమితి సభ్యులు ప్రకాష్, నాయకులు ఎం. వెంకట రెడ్డి, కె. పోచాలు, టి. వినోద్, టి. శ్రీనివాస్, ఈ. మధుసూదన్, ఎండి. అన్వర్ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేశారు. కాగా వారందరికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ 6 గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ యాత్రను కొనసాగించారు. 9 ఏండ్ల టిఆర్ఎస్ పాలనలో ఏ ఒక్కరికి ఇల్లు రాలేదని, కరెంటు బిల్లులు, సిలిండర్ ధరలు, నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్నింటాయి. పంటకు గిట్టుబాటు ధర రాలేదని, కేసీఆర్ ప్రభుత్వానికి కాలం దగ్గర పడిందని, సిఎం కేసీఆర్, ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డి ల మాయమాటలు ప్రజలు నమ్మె పరిస్థితుల్లో లేరని వారన్నారు. అదే విధంగా తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వాలని వారన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, ఎంపిటిసి రాగిడి రవీందర్ రెడ్డి, కట్కూరి సమ్మిరెడ్డి, కోమల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రౌతు మనోజ్ రెడ్డి, రజనీకాంత్, బ్రహ్మచారి, రవీందర్ రెడ్డి, ఆళ్ళ సుమన్ రెడ్డి, బొంగోని శ్రీనివాస్ గౌడ్, రెడ్డి రజనీకాంత్, పడాల రాజు, ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రశాంత ఎన్నికలకు ప్రజలు సహకరించాలి


**- కేంద్ర బలగాలతో కలిసి కవాతులో పాల్గొన్న జిల్లా ఎస్పీ**



**వేములవాడ, ప్రభాతవార్త:** నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రజలంతా సహకరించాలని ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. వేములవాడ పట్టణంలోని కోరుట్ల బస్టాండ్ తెలంగాణ చౌక్ రాజన్న ఆలయం అమరవీరుల స్థూపం వరకు నిర్వహించిన పారా మిలటరీ దళాల ఫ్లాగ్ మార్చ్‌ను ఎస్పీ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించచేందుకు సన్నాహాలు చేస్తున్నామని, ఎటువంటి శాంతి భద్రతల సమస్యలు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నామని, రాబోయే ఎన్నికలకు సంబంధించి జిల్లాకు 200 మంది బృందంతో కూడిన కేంద్ర బలగాలు వచ్చాయని, త్వరలో మరిన్ని బలగాలు వస్తాయని అన్నారు. శాసన సభ ఎన్నికల సందర్భంగా ఇప్పటి నుంచే క్రిటికల్ పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని అన్నారు. జిల్లాలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని అన్నారు. జిల్లాలో మొత్తం 560 పోలింగ్ స్టేషన్స్ ఉండగా, ఇందులో 118 క్రిటికల్ స్టేషన్స్ ఉన్నాయని, ఎవరైనా చట్టవిరుద్ధంగా ప్రవర్తించిన, గొడవలు సృష్టించాలని చూసిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రజలు ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు. పాత నేరస్థులను ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా బైండోవర్ చేస్తున్నామని అన్నారు. జిల్లా పరిధిలోని అవసరమైన ప్రదేశాల్లో 05 చెక్ పోస్టులతోపాటుగా డైనమిక్ చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. అక్రమ నగదు తరలింపు వంటి నేరాలను అడ్డుకునేందుకు ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని, సరైన పత్రాలు లేకుండా నగదు తదితర వస్తువులు తీసుకెళ్తే సీజ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఫ్లాగ్ మార్చ్‌లో బిఎస్ఎఫ్ కమాండెంట్, అడిషనల్ కమాండెంట్ వేములవాడీ డీఎస్పీ నాగేంద్ర చారి, సిఐ కరుణాకర్, కృష్ణ కుమార్, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది, బిఎస్ఎఫ్ సిబ్బంది ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిక

**కొడిమ్యాల,ప్రభాతవార్త :** కొడిమ్యాల మండలం పూడూర్,నాచుపల్లి గ్రామల నుండి 50 మంది బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీ చొప్పదండి నియోజకవర్గ ఇంచార్జ్ మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.చేరిన వారిలో పూడూర్ మాజీ సర్పంచ్ చింతపంటి ఐలయ్య, అసంపల్లి లింగయ్య, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి తాజోద్దిన్, రఘునందన్‌రావు, చీకట్ల సాయిలు,అంబటి తిరుపతి,తదితరుల జాయిన్ అయ్యారు. మండల కాంగ్రెస్ నాయకులు కడారి మల్లేషం,పిడుగు ప్రభాకర్‌రెడ్డి,నాగభూషణం రెడ్డి,చంద్రమోహన్‌రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.





# రామగుండం బి పవర్ హౌస్‌లో అగ్నిప్రమాదం

**- షార్ట్ సర్క్యూట్‌తో ఘటన**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం 62.5 మెగావాట్ల ఉత్పత్తి సామర్థ్యం గల బి పవర్ హౌస్ విద్యుత్ కేంద్రంలో మంగళవారం అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. విద్యుత్ కేంద్రంలో సాంకేతిక లోపంతో షార్ట్ సర్క్యూట్ జరిగిన అగ్ని ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ఈ ఘటన ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. ఆస్తి నష్టం మాత్రం బాగానే జరిగినట్లు తెలుస్తోంది.